


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 129 ఆదివారం 15 - 6 - 2025 చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 129 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 15 SUNDAY JUNE 2025 PAGES : 8 Rs :2-00

# అవినీతిని సహించేది లేదు... రుజువైతే చర్యలు తప్పవు



## ఆరోపణలు వస్తే తక్షణ విచారణ... 'జీరో కరెప్షన్ ఏపీ' లక్ష్యం

## 10 ముఖ్యమైన ప్రజా సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరించండి

## ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణపై సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి, జూన్ 14 : ఏ శాఖలో, ఎక్కడ, ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదని... జీరో కరెప్షన్ దిశగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ప్రధానంగా దృష్టి పెట్టి విచారణ జరపాలని... అవినీతి రుజువైతే తక్షణం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి... వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై వ్యక్తమైన అభిప్రాయాలపై శనివారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంపై అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైనట్టు ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైందని... అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడిటింగ్ జరపాలని... సమస్యలు ఉన్న చోట సంతృప్తి పెంచేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. సంక్షేమం, ఉద్యోగాలకల్పన, రహదారులు వంటి 10 ముఖ్యమైన ప్రజా సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి...వాటి పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. వర్క్ ఫ్రమ్ హోమ్, పెట్టుబడుల రాక, నైపుణ్య శిక్షణతో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో తెలియజేయాలన్నారు. 175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు, ఆగస్ట్ 15 కల్లా అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర కింద అందించాలని స్పష్టం చేశారు. మరోవైపు...వికలాంగులు, వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటికి తీసుకువెళ్లి అందించండ మరింత మెరుగ్గా జరిగేలా ఆలోచన చేయాలన్నారు. చౌకధరల దుకాణాలను పెంచడం, నగదు... లేదంటే కూపన్లు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలపై లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. అలాగే ఉచిత ఇసుక విధానం అమలులో...ఇసుక లేని చోట్ల సంతృప్తి, ఇసుక ఉన్న చోట అసంతృప్తి ఉండటంపై ప్రాంతాల వారీగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**ప్రజాభిప్రాయం ఇలా :**

-పింఛన్ల పింపిణీ : అవినీతి లేదని 85 శాతం మంది, ఇంటిదగ్గరే ఇస్తున్నారని 87.8 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 83.9 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎస్‌డీఎస్ ఫీల్డ్ సర్వేలో లబ్ధిదారులను నేరుగా కలిసి ప్రశ్నించగా...పింఛన్ల పింపిణీలో అవినీతి లేదని 93.9 శాతం మంది, ఇంటిదగ్గరే ఇస్తున్నారని 93.3 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 73.3 శాతం మంది-పర్వాలేదు అని 23.1 శాతం మంది చెప్పారు.

-అన్న క్యాంటీన్లు : పరిశుభ్రంగా ఉన్నాయని 80.5 శాతం, ఆహారం నాణ్యత బావుందని 79.3 శాతం, సమయపాలన పాటిస్తున్నారని 80.8 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా చెప్పారు.

-ఆస్పత్రి సేవలు : క్వాలిటీ చెకప్‌పై 68.4 శాతం, రక్త పరీక్షలపై 55 శాతం, ఉచిత మందుల పంపిణీపై 65.5 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 71.3 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు.

-మున్సిపల్ సేవలు : రోజూ చెత్త సేకరణపై 68.1 శాతం, 24 గంటల్లో చెత్త డంప్ తరలింపుపై 57 శాతం సంతృప్తి చెందారు.

-ఆలయాలు : సౌకర్యాలకు సంబంధించి 68 శాతం దర్శనం బావుందని, 63.6 శాతం సౌకర్యాలు బావున్నాయని, 77.7 శాతం ప్రసాదం నాణ్యత బావున్నాయని భక్తులు చెప్పారు.

-ఏపీఎస్ఆర్టీసీ : శుభ్రత, సీటింగ్ విషయంలో 53.4 శాతం, నీటి సౌకర్యం 45.2 శాతం, టాయిలెట్స్‌పై 56 శాతం, బస్సు సమయం-రూట్ వివరాలపై 61.5 శాతం, 69 శాతం మంది బస్సులు సమయానికి బయల్దేరుతున్నాయని, 69.7 శాతం సమయానికి చేరుకుంటున్నామని, 72.4 శాతం సిబ్బంది ప్రవర్తన బావుందని, 69.7 శాతం రక్షణ కలిగి ఉన్నాయని చెప్పారు.

-దీపం-2 : ఎక్కువ డబ్బు వసూళ్లు చేయడం లేదని 62.8 శాతం చెప్పారు.

-రేషన్ : నెలనెలా రేషన్ సరుకులు తీసుకుంటున్నామని 75.1 శాతం, నాణ్యత బావుందని 73.8 శాతం చెప్పారు.

-ఎరువులు : లభ్యత ఉందని 60.9 శాతం మంది రైతులు చెప్పారు.

-విత్తనాలు : సమయానికి విత్తనాల సరఫరా జరిగిందని 63 శాతం చెప్పారు.

-గంజా, డ్రగ్స్ : తమ ప్రాంతంలో డ్రగ్స్ సంబంధిత సమస్య ఉందని 27.4 శాతం, పోలీసులు స్పందిస్తున్నారని 54.5 శాతం మంది చెప్పారు.

-మహిళలపై హింస : పబ్లిక్ ప్రాంతాల్లో వేధింపులు ఉన్నాయని 27.8 శాతం, పోలీసుల స్పందన బావుందని 59.5 శాతం, పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని 56.3 శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారు.

-రిజిస్ట్రేషన్ సేవలు : స్లాట్ బుకింగ్ ప్రాసెస్‌పై 63.4 శాతం సంతృప్తి వ్యక్తం చేయగా, అవినీతి లేదని 62.3 శాతం మంది చెప్పారు.

-ఇసుక : రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌పై 70.6 శాతం, లభ్యతపై 67.5 శాతం, ధర పైన 61.1 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు.

-రెవెన్యూ సేవలు : ఎఫ్ లైన్‌పై ఎక్కువ డబ్బులు వసూళ్లు చేయడం లేదని 77.4 శాతం, పాస్‌బుక్ సర్వేలో ఎక్కువ మొత్తం తీసుకోలేదని 75.1 శాతం చెప్పారు.

-ఎలక్ట్రిసిటీ : నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అవుతోందని 61.6 శాతం చెప్పారు.

-పంచాయతీ సేవలు : ఇంటింటికీ చెత్త సేకరణ జరుగుతోందని 56.7 శాతం చెప్పారు.

-ఎన్టీఆర్ వైద్య సేవ : అడ్మిషన్లపై 86.2 శాతం, సేవలపై 81.3 శాతం, ఆరోగ్య మిత్ర సాయంపై 82.4 శాతం మంది సంతృప్తి వ్యక్త చేయగా... అవినీతి లేదని 78.5 శాతం అన్నారు.

## వైసీపీ ఆరోపణలు నిరూపిస్తే ..

# ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తా: మంత్రి సవిత




అమరావతి: తల్లికి వందనం పథకంపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను నిరూపిస్తే తాను ఎమ్మెల్యే, మంత్రి పదవులకు రాజీనామా చేస్తానని, ఒకవేళ నిరూపించలేకపోతే పులివెందుల ఎమ్మెల్యే పదవికి జగన్ రాజీనామా చేయగలరా? అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత సవాల్ విసిరారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.'తల్లికి వందనం' పథకం కింద కేటాయించిన నిధులలో రూ.2 వేలు నారా లోకేశ్ జేబుల్లోకి వెళ్లాయని వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై మంత్రి సవిత ఘాటుగా స్పందించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే వైసీపీ ఇలాంటి ఆరోపణలు చేస్తోందని, కానీ ప్రజలు ఇప్పటికే వారిని పక్కనపెట్టారని, ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకపోవడమే దీనికి నిదర్శనమని అన్నారు.

**'తల్లికి వందనం'తో తల్లుల ఖాతాల్లోకి నేరుగా నిధులు**

ఎన్డీయే ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేసి మాట నిలబెట్టుకున్నారని సవిత తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల 27 వేల 164 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా రూ.8,745 కోట్లు జమ చేశామని, దీంతో తల్లిదండ్రులు, పిల్లలు సంతోషంగా ఉన్నారని వివరించారు.ఒక్కో విద్యార్థికి రూ.15 వేలు ఇస్తుండగా, అందులో రూ.2 వేలు పాఠశాల అభివృద్ధికి, మిగిలిన రూ.13 వేలు తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. "ఇంట్లో ఒకరుంటే రూ.13 వేలు, ఇద్దరుంటే రూ.26 వేలు, ముగ్గురుంటే రూ.39 వేలు, నలుగురుంటే రూ.52 వేలు, ఐదుగురుంటే రూ.65 వేలు అందజేశాం. ఒక కుటుంబంలోని ముగ్గురు ఆడబిడ్డలకు ఈ పథకం అందడంతో వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు" అని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూ కూడా ఈ పథకాన్ని అమలు చేయడం గొప్ప విషయమని, ఇందులో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ ల కృషి ఎనలేనిదని ప్రశంసించారు.గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ అమ్మఒడి ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక మాట మార్చి ఒకరికే పరిమితం చేసిందని మంత్రి సవిత ఆరోపించారు. "జగన్ గారు ఎన్నికల ముందు 'నా చెల్లెమ్మలు, నా ఆడపడుచులు, వారి బిడ్డలకు నేను మేనమామ' అని చెప్పుకున్నారు. అధికారంలోకి వచ్చాక కంసమామగా మారారు. 2022-23లో కేవలం 42 లక్షల 61 వేల మందికే రూ.5,500 కోట్లు ఇచ్చారు. మేము అదనంగా దాదాపు 25 లక్షల మందికి లబ్ధి చేకూర్చాం" అని సవిత వివరించారు.

## నా తండ్రి ఇలాగే మరణించారు..

# వారి బాధను అర్థం చేసుకోగలను: రామ్మోహన్ నాయుడు



అమరావతి: "నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాద ప్రభావ కుటుంబాల బాధ నాకు తెలుసు.. నేను అర్థం చేసుకోగలను" అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ దుర్ఘటనపై శనివారం ఆయన ఢిల్లీలో ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహిం చారు .అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టామని, గుజరాత్ ప్రభుత్వం, పౌర విమానయాన శాఖ సమన్వయంతో పనిచేశాయని తెలిపారు. "ఘటన జరిగిన వెంటనే మంటలను అదుపులోకి తెచ్చి, మృతదేహాలను తరలించాం. ఈ దుర్ఘటనపై తక్షణమే దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే ఈ కమిటీలో మరికొంత మంది సభ్యులను కూడా చేర్చుతాం" అని వివరించారు.శుక్రవారం సాయంత్రం ఘటనా స్థలంలో విమాన బ్లాక్‌బాక్స్ లభ్యమైందని, దానిని విశ్లేషించిన తర్వాత ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్పష్టత వస్తుందని ఆయన తెలిపారు. "బ్లాక్ బాక్స్‌లో ఏముందో తెలుసుకోవడానికి ఎదురు చూస్తున్నాం" అని పేర్కొన్నారు. దర్యాప్తు ప్రక్రియ గురించి వివరిస్తూ, "హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశాం. ఇందులో వివిధ రంగాలకు చెందిన నిపుణులు, ప్రత్యేక అధికారులు సభ్యులుగా ఉంటారు. సంపూర్ణ దర్యాప్తు జరిపేం దుకు ఈ కమిటీ దోహదపడుతుంది. నిపుణుల విచారణ పూర్తయిన తర్వాత, తగిన సమయంలో మీడియాకు అన్ని వివరాలు వెల్లడిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని ఆశిస్తున్నాం. అంతేకాకుండా, బోయింగ్ 787 సిరీస్ విమానాలను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీ చేశాం" అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# పొదిలి వైకాపా రాళ్ల దాడి ఘటనలో మరో 15 మంది అరెస్ట్



పొదిలి: ప్రకాశం జిల్లా పొదిలిలో ఈనెల 11న మాజీ సీఎం జగన్ పర్యటనలో మహిళలు, పోలీసులపై రాళ్ల దాడి జరిగింది. రోడ్డు పక్కన నిరసన తెలిపిన మహిళలపై రెచ్చిపోయిన వైకాపా కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడి చేశారు. ఈ కేసులో నిన్న 9మందిని అరెస్టు చేయగా.. ఇవాళ మరో 15 మందిని అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. మరి కొందరు పరారీలో ఉన్నట్టు చెప్పారు.

బూచేపల్లి పరారయ్యారంటూ సోషల్ మీడియాలో ప్రచారం..

జగన్ కార్యక్రమానికి పోలీసుల అనుమతి పొందడంతో పాటు, కార్యక్రమాన్ని తన భుజస్కందాలపై వేసుకొని నిర్వహించిన దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. పోలీసుల అనుమతి ప్రకారం కార్యక్రమం నిర్వహించలేదని, బారికేడ్లు తొలగించుకొని కార్యకర్తుల చొచ్చుకెళ్లడం, ర్యాలీలో క్రమశిక్షణ పాటించకపోవడం తదితర కారణాలు చూపుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చి సమాధానం చెప్పాలని బూచేపల్లికి శుక్రవారం నోటీసులు జారీ చేశారు. కానీ, ఆయన సమాధానమివ్వలేదు. బూచేపల్లి అందుబాటులో లేకపోవడంతో పరారయ్యారంటూ సోషల్ మీడియాలో ప్రచారం సాగింది. సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను దృష్టిలో పెట్టుకొని బూచేపల్లి ప్రకటన విడుదల చేశారు. తాను ఎక్కడికీ పారిపోలేదని.. తన పిల్లలను చూసేందుకు హైదరాబాద్ వెళ్లానని, పోలీసుల వద్దకు వచ్చి వివరణ ఇస్తానని పేర్కొన్నారు.

# డైవర్షన్ పాలిటిక్స్‌కు జగన్ పేటెంట్ తీసుకున్నారు



విజయవాడ: మహిళలను కించపరి చిన వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని ఏపీ హోం మంత్రి వంగల పూడి అనిత హెచ్చరించారు. వైకా పా అధినేత జగన్.. కూటమి ప్రభుత్వంపై లేనిపోని విమర్శ లు చేయిస్తున్నారని, బురద జల్లేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. విజయవా డలో నిర్వహించిన మీడియా సమావే శంలో ఆమె మాట్లాడారు ."కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు చోట్ల భారీగా గంజాయి పట్టుకున్నాం. జగన్ ఎప్పుడూ మహిళలను అడ్డం పెట్టుకునే రాజకీయాలు చేస్తారు. ఆయన నడుపుతున్న ఛానెల్‌లో మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తే.. ఎలాంటి చర్యలు తీసుకున్నారు? సాటి మహిళలపై అసభ్య వాఖ్యలు చేసిన వారికి.. వైకాపాలోని మహిళా నేతలు అండగా ఉంటారా? చివరికి 'తల్లికి వందనం' పైనా రాజకీయం చేస్తున్నారు. కేవలం ఒకరికి మాత్రమే కాకుండా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఒదరికీ 'తల్లికి వందనం' ఇస్తున్నాం. గతంలో మాదిరిగానే రూ.2 వేలు పాఠశాల నిర్వహణకు కేటాయిస్తే .. నిధులు దుర్వినియోగం చేశారని రాద్ధాంతం చేస్తున్నారు. తల్లికి వందనం నిధులపై లోకేశ్ విసిరిన ఛాలెంజ్ స్వీకరించే దమ్ములేదా? మేం తెచ్చిన శక్తి యాప్‌కు, గత ప్రభుత్వం తెచ్చిన దిశ యాప్‌కు పొంతనే లేదు. రాష్ట్రంలో అభివృద్ధిని చూసి జగన్ ఓర్వలేక పోతున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించి అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారు. పోలీసుల మీద రాళ్లు విసిరితే మాకు బీపీలు రావా? డైవర్షన్ పాలిటిక్స్‌కు జగన్ పేటెంట్ తీసుకున్నారు. డీఎస్సీ ఆపేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లి కుట్రలు చేయలేదా?" అని హోం మంత్రి ప్రశ్నించారు.

# సవాల్ చేస్తే సౌండ్ ఆగిపోయింది: నారా లోకేశ్ ఎద్దేవా



అమరావతి: ఏపీ మంత్రి నారా లోకేశ్, వైసీపీ అధినేత జగన్‌పై ధ్వజమెత్తారు. జగన్ చేసిన ఆరోపణలపై సవాల్ విసిరితే స్పందన కరవైందని, ఇది ఆయన వైఖరికి నిదర్శనమని లోకేశ్ వ్యాఖ్యానించారు. "సవాల్ చేస్తే సౌండ్ ఆఫ్!" అంటూ జగన్‌ను ఉద్దేశించి వ్యంగ్యాస్త్రాలు సంధిం చారు."బురద చల్లడం పారిపోయి ప్యాలెస్‌లో దాక్కోవడం జగన్ గారికి అలవాటు. తల్లికి వందనం డబ్బులు నా జేబులోకి వెళ్ళాయి అంటూ చేసిన ఆరోపణలు 24 గంటల్లో నిరూపించాలని ఛాలెంజ్ చేసాను. సమయం ముగిసింది, రుజువు చెయ్యలేదు, క్షమాపణ కోరలేదు. అందుకే మిమ్మల్ని ఫేకు జగన్ అనేది. లీగల్ యాక్షన్ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి. సమయం లేదు మిత్రమా! శరణమా... న్యాయ సమరమా? తేల్చుకోండి" అంటూ జగన్ కు లోకేశ్ అల్టిమేటమ్ జారీ చేశారు.ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకంలో విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.13 వేలు, మిగతా రూ.2 వేలు పాఠశాలలు/కాలేజీల అభివృద్ధి నిధుల నిమిత్తం ఆయా జిల్లాల కలెక్టర్ల ఖాతాల్లో జమ చేస్తున్నారు. అయితే, ఈ రూ.2 వేలు మంత్రి నారా లోకేశ్ జేబులోకి పోతున్నాయంటూ వైసీపీ నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే నారా లోకేశ్ సవాల్ విసిరారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# జిల్లా కోర్టు భవన సముదాయం బాపట్ల పట్టణంలోనే..



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూన్ 14 : జిల్లా కోర్టు భవన సముదాయం బాపట్ల పట్టణంలోనే ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జిల్లా కోర్టు భవన సముదాయానికి అవసరమైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ శనివారం పరిశీలించారు. తూర్పు బాపట్లలో ఖాళీగా ఉన్న 7.5 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. అనంతరం



ఇందిరానగర్ లో ఖాళీగా ఉన్న 2.80 ఎకరాల భూమిని పరిశీలించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న భూమి స్థితిగతులపై ప్రభుత్వానికి నివేదిక పొందుతామన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత దస్త్రాలను పంపాలని రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట బాపట్ల మండల తహసిల్దార్ సలీమా, సర్వేయర్లు వీఆర్వోలు తదితరులు ఉన్నారు.

# ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బాసట.. కొల్లేరు వాసులకు ఊరట..

ఏలూరు : . సహజంగా ప్రజాప్రతినిధులు సమస్యలు వింటారు కాని పట్టించుకోరనే ప్రజల అపోహను చెరిపేస్తూ పరిష్కారానికి ఎంత దూరమైన వెళ్లి బాసటగా నిలుస్తారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నిరూపిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కొల్లేరు సమస్య శాశ్వత పరిష్కారానికి ఎంపీ మహేష్ కుమార్ సంకల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. కొల్లేరు సమస్య పరిష్కారాన్ని కొలిక్కి తెచ్చేందుకు ఎంపీ మహేష్ కుమార్ అవిశ్రాంత ప్రయత్నం కొనసాగిస్తున్నారు.

**హామీ ఇచ్చారు.. ఆచరణలో చూపారు..**

కొల్లేరు సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని ఇచ్చిన హామీని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆచరణలో చూపించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఏలూరు ఎంపీగా పోటీ బరిలో నిలిచిన పుట్టా మహేష్ కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2024 ఏప్రిల్ 2న కైకలూరులో జరిగిన సభలో కొల్లేరు ప్రాంత వాసుల సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ఫలితాల అనంతరం ఎంపీగా పుట్టా మహేష్ కుమార్ ఘన విజయం సాధించిన సందర్భంగా 2024 జూలై 14న కైకలూరులో జరిగిన అభినందన సభలో కొల్లేరు పరిరక్షణ, పర్యాటక అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నట్లు మరోసారి పునరుద్ఘాటించారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో 2025 జనవరి 25న కైకలూరు ట్రావెల్స్ బంగ్లాలో జరిగిన కొల్లేరు ప్రజల ఐక్యత సమావేశం సభలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కొల్లేరు ప్రజలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

**మాట ఇచ్చారు.. వెన్నంటే నిలిచారు..:** ఇచ్చిన మాట ప్రకారం 2025 ఫిబ్రవరి 4న కొల్లేరు పరిరక్షణ సమితి ప్రతినిధులతో కలిసి ఎంపీ మహేష్ కుమార్ దేశ రాజధాని దిల్లీలో న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని 2025 ఫిబ్రవరి 07న కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. కొల్లేరు సమస్య పరిష్కారం పురోగతిపై 2025 ఫిబ్రవరి 17న ఏలూరు క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు. కొల్లేరు ప్రాంత ప్రజల భయాందోళన దృష్ట్యా జిల్లా ప్రజా ప్రతినిధులతో పాటు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రాజధాని అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో 2025 ఫిబ్రవరి 24న జరిగిన సమావేశంలో పాల్గొని పరిస్థితి వివరించారు. ఈ సమావేశంలో కొల్లేరు ప్రాంత వాసులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భరోసా రాబట్టారు.

**లోక్ సభలో గళం వినిపించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్..:** పార్లమెంట్ సమావేశాల సందర్భంగా 2025 మార్చి 27న లోక్ సభలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కొల్లేరు ప్రాంత ప్రజల తరపున తన గళం వినిపించారు. కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపడంతో పాటు అభివృద్ధికి సహకరించాలని లోక్ సభ వేదికగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తదనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని సమర్పించిన నివేదిక ఆధారంగా సుప్రీంకోర్టు మూడు నెలలు గడువు ఇవ్వడంతో కొల్లేరు వాసులకు ఊరటనిచ్చింది. ఇదే విషయాన్ని 2025 ఏప్రిల్ 17న పత్రికా ప్రకటన ద్వారా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలియజేశారు.

**సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీకి సమగ్ర నివేదిక.:** అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల నేపథ్యంలో సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీ ఈనెల 16 నుంచి మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. అధికారుల సమాచారం మేరకు సోమవారం సీఈసీ ప్రతినిధులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం కానున్నారు. మంగళ, బుధవారాల్లో కొల్లేరు ప్రాంతంలో పర్యటించి నాలుగు అంశాలపై పరిశీలన జరపనున్నారు. సీఈసీ ప్రతినిధుల పర్యటన నేపథ్యంలో కొల్లేరు ప్రాంత వాసులు తమ జీవనోపాధి కొరకు వారి కోరిక మేరకు జిరాయితి, డి. ఫామ్ పట్టా, మత్స్యకారుల సొసైటీ భూములు, గ్రామాల్లో మంచినీటి చెరువులు, పశువుల చెరువులు, నివేశన స్థలాలు, స్మశాన వాటికలు, ఆటస్థలాలు, ఆసుపత్రులు, ప్రభుత్వ పాఠశాలలు, ఇతర సామాజిక అవసరాలకు సంబంధించిన భూములను పక్షుల అభయారణ్యం నుంచి తొలగించాలని కోరుతూ సమర్పించడానికి అవసరమైన సమగ్ర నివేదికను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సిద్ధం చేయించారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన కార్యాలయం ప్రతినిధుల ద్వారా ఈ నివేదికలను సీఈసీ ప్రతినిధులకు సమర్పించనున్నారు. కొల్లేరు ప్రాంత వాసులు, రైతుల మనోభావాలను గౌరవిస్తూ వారికి తగిన న్యాయం చేయాలని తన నివేదిక ద్వారా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేస్తున్నారు. తమ సమస్యను ఆలకించడమే కాకుండా పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పర్యవేక్షిస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పై కొల్లేరు పరిరక్షణ సమితి ప్రతినిధులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# నాణ్యమైన జీవితం యోగాతోనే సాధ్యం:జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి




రాయల్ జర్నలిజం(పిట్టలవానిపాలెం) జూన్ 14 : అభివృద్ధి, సంక్షేమం, యోగాతో ఆరోగ్యం, సంతోష ఫలాలను ప్రజలు అందుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. యోగాంధ్ర అవగాహన కార్యక్రమాలలో భాగంగా జిల్లాస్థాయి యోగాసనాల ప్రదర్శన పిట్టలవానివారిపాలెం మండల గ్రామం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం జరిగింది. కేర్ నాచురోపతి వైద్య కళాశాల విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలు అందరిని ఎంతగానో ఆకట్టుతున్నాయి. అనంతరం గ్రామ ప్రధాన కూడలి వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించారు. యోగాతో ప్రజలకు కలిగే ప్రయోజనాలను నినదిస్తూ యువతీ యువకులు ఉత్సాహంగా ర్యాలీలో ముందుకు సాగారు. వికసిత్ భారత్ లక్ష్యంతో స్వర్ణాంధ్ర సాధన దిశగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. వికసిత్ భారత్ దిశగా కేంద్రం, స్వర్ణాంధ్ర దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వాలు అడుగులు వేస్తుండగా, వాటి ఫలాలను ప్రజలు అందుకోవాలన్నారు. మానసిక సమతుల్యత లేని సమాజాన్ని యోగా సరి చేస్తుం దన్నారు. ప్రతి ఒక్కరు తమ ఉద్యోగాలు, పనులలో ఒత్తిడికి గురవుతూ ఇబ్బందులు పడుతున్నా రని వివరించారు. మానసిక ఒత్తిడి నుంచి ప్రజలను యోగా విముక్తి కల్పిస్తుందన్నారు. నాణ్యమైన జీవితం యోగాతోనే సాధ్యమన్నారు. నాచురోపతి యోగా జీవితంలో ఒక భాగం కావాలన్నారు. యోగాసనాలతో కలిగే ప్రయోజనాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఎలాంటి ఖర్చు, మందులు లేకుండా రోగాలు నివారించడం యోగాతోనే సాధ్యమన్నారు. ఈనెల 21వ తేదీన చరిత్రలో ఎన్నడు లేనంత భారీ స్థాయిలో విశాఖపట్నంలో ప్రపంచ యోగ దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ప్రధానమంత్రి మోడీ హాజరయ్యే ఈ కార్యక్రమానికి అనుబంధంగా జిల్లా కేంద్రమైన బాపట్ల సూర్యలంకలో పదివేల మందితో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు యోగాసనాలతో తమ ఆరోగ్యాన్ని పదిలంగా







ఉంచుకోవాలని ఆయన సూచించారు. కేర్ నాచురోపతి వైద్య కళాశాల విద్యార్థుల ప్రదర్శనలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ఆ విద్యార్థులు జిల్లాస్థాయి యోగాసనా లలోనూ ప్రథమ స్థాయిలో నిలవడంపై ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ పి.డి కె.శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, డ్వామా పిడి జయలక్ష్మి, మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాలరావు, ఎక్సైజ్ శాఖ పర్యవేక్షకులు వెంకటేశ్వర్లు, మండల స్థాయి అధికారులు, పాల్గొన్నారు.

## పని పథకాన్ని గ్రామస్తులు అందరూ సద్వినియోగం చేసుకుంటూ..

# గ్రామాభివృద్ధికి సహకరించాలి: తాండ్ర సాంబశివరావు

రాయల్ జర్నలిజం(బాపట్ల) జూన్ 14 : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై కర్లపాలెం మండలం నల్లమోతువారి పాలెం గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ క్రమమునకు ఎంపీటీసీ సభ్యులు మరియు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని పిలుపునిచ్చారు. పనిదినాలు ఎక్కువగా నమోదు చేసుకోవటం వలన ప్రజలకు మేలు జరగటమే కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామానికి అభివృద్ధి కొరకు నిధులు కూడా మంజూరు కావడతాయి అని తెలియ జేశారు. పని పథకానికి అర్హులైన వారు వెంటనే జాబ్ కార్డుల కొరకు




అప్లై చేసుకోవాలి అని సూచించారు. వార్షిక సామాజిక తనికీలలో భాగంగా పటిష్ఠమైన ఆడిట్ నిర్వహించి, లోటు పాట్లను సరిదిద్దుకునే విధంగా గ్రామస్తులకు అధికారులకు తెలియ జేసిన ఆడిట్ అధికారి సుదర్శన్ కు ధన్యవాదాలు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై గ్రామస్తులను చైతన్య పరుస్తున్న జిల్లా స్థాయి అధికారి మహేష్ మరియు మండల స్థాయి అధికారి శివయ్యలను ఎంపీటీసీ సభ్యులు మరియు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అభినందించారు. గ్రామ సభలో సెక్రెటరీ పి వేంకటేశ్వర రావు, టీడీపీ యూనిట్ ఇన్చార్జి మాడా శ్రీనివాసరావు, టీడీపీ గ్రామ పార్టీ ఇంచార్జ్ మునిపల్లె చిన్న, జనసేన ఇన్చార్జి గరిగంటి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు తాండ్ర శ్రీనివాసరావు, సాయన రాంబాబు, గ్రామస్తులు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# బైక్ దొంగలను అరెస్ట్ చేసిన బాపట్లజిల్లా పోలీలు




రాయల్ జర్నలిజం(బాపట్ల) జూన్ 14 : కూలి పనులు చేసుకుంటూ చెడు వ్యసనాలకు బానిసై విలాస వంతమైన జీవితం కోసం నేర ప్రవృత్తి నెంచుకున్న పలువురు బైక్ దొంగలను అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్పి జి. రామాంజనేయులు తెలిపారు. శనివారం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కు డిఎస్పి జి. రామాంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పి రామాంజనేయులు మాట్లాడుతూ స్థానిక పట్టణం గుంటూరు రోడ్డులో గల చిల్లరగొల్లపాలెంవద్ద శనివారం పట్టణ పోలీసులు నలుగురు బైక్ దొంగలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 6 బైకులను, 1 మోటర్, 1 గోల్డ్ చైన్ స్వాధీనం చేసుకున్నట్లు బాపట్ల డిఎస్పి జి. రామాంజనేయులు తెలిపారు. స్థానిక ఉప్పర పాలెం కు చెందిన నాగరాజు రెడ్డి (తండ్రి భాస్కరరెడ్డి), జువినిలి, శారదాపురి కాలనీకి చెందిన ఉన్నం వంశీ (తండ్రి యాకోబు), మల్లావుల ధర్మతేజ (తండ్రి వెంకటేశ్వర్లు), షేక్ చందు(తండ్రి హరి), ప్యార్లీ గ్రామానికి చెందిన జాలాది జాన్ (తండ్రి ఆనంద్)లు మొత్తం ఆరుగురు ముద్దాయిలను అదుపులోనికి తీసుకోవలసి ఉండగా నలుగురు రాజు రెడ్డి, జువినిలి, ఉన్నం వంశీ, మల్లావుల ధర్మతేజ మాత్రమే దొరికారని మరో ఇద్దరు ముద్దా యిలు షేక్ చందు, జాలాది జాన్ లు దొరకవలసి ఉందని తెలిపారు. కూలి పనులు చేసుకుంటూ చెడు వ్యసనాలకు బానిసై విలాస వంతమైన జీవితం గడపటం కోసం ముద్దాయి లందరూ కలిసి బాపట్ల, వెదుళ్ళపల్లి , చీరాల ఏరియాల నందు మొత్తం 6 బైక్ లను, 2 సవర్ల బంగారపు చైను, 1 వాటర్ మోటార్ ను దొంగిలించినట్లుగా ఆయన తెలిపారు. అయితే పట్టణంలోని జగనన్న కాలనీ కి చెందిన పాలతోటి సురేష్ బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేయగా, సదరు పిర్యాదును బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు పరచి ఈ కేసులో ముద్దాయిలను అరెస్ట్ చేయతం జరిగిందని, ఈ కేసులో జిల్లా ఎస్పి ఆదేశముల మేరకు, తన పర్యవేక్షణ లో టౌన్ ఇన్స్పెక్టర్ ఆర్. రాంబాబు అద్వర్యంలో ఎస్.ఐ విజయ కుమార్, చంద్రావతి లు మరియు సిబ్బంది ప్రభాకర్ రావు , మనోజ్ , శ్రీనివాసరావు , పోతురాజు , కృష్ణ కిషోర్ లసహకారం తో ముద్దాయి లను అరెస్ట్ చేసి చోరి సొత్తును స్వాధీన పరచుకోవడం జరిగినదని, కేసును చేదించిన పట్టణ సి.ఐ రాంబాబు, ఎస్.ఐ విజయ కుమార్, ఎస్.ఐ చంద్రావతి మరియు సిబ్బందిని జిల్లా ఎస్.పి అభినదించటం జరిగినది ఆయన తెలిపారు.



రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

## జిల్లాలో 8.50 లక్షల మంది యోగ రిజిస్ట్రేషన్లు చేసుకోవడం..

# సంతోషకరమైన విషయం

### రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు





భీమవరం: కాళ్ళ(రాయల్ జర్నలిజం)జూన్ 14: జిల్లాలో 8.50 లక్షల మంది యోగ రిజిస్ట్రేషన్లు చేసుకోవడం సంతోషకరమైన విషయమని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు శనివారం కాళ్ల మండలం పెద్దఅమిరం రాధాకృష్ణ కన్వెన్షన్ నందు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగబ్యాసన కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, యోగ శిక్షకులు ఇచ్చిన యోగ అభ్యాసన కార్యక్రమంలో పాల్గొని యోగబ్యాసాలను చేశారు. ఈ సందర్భంగా శాసనసభ ఉపసభాపతి, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయని దీనికి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా యంత్రాంగం కృషి ఎంతగానో ఉందని అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా దేశంలో అన్ని రాష్ట్రాలలో యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయని మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక ఛాలెంజీగా తీసుకుని యోగాంధ్ర పేరుతో మన రాష్ట్రంలో నెలరోజులు పాటు యోగ కార్యక్రమాలను నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. యోగాఅభ్యసనాలు ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు మనం చేస్తున్న వృత్తిలో మంచి విజయాలను సాధించవచ్చునని అన్నారు. యోగా ఒక రోజు కార్యక్రమం కాదని నిరంతరం ప్రక్రియ అని ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయించుకుని యోగా ఆసనాలు ప్రతి ఒక్కరూ చేసుకోవాలని అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21వ తేదీన విశాఖపట్నం కార్యక్రమంలో మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొనుట శుభపరిణామం అన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా మే 21వ తేదీ నుండి యోగా అభ్యసన కార్యక్రమాలు జరుగుతున్నాయని అందులో భాగంగా జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి సారధ్యంలో జిల్లాలో గ్రామ, మండల, డివిజన్, జిల్లా



స్థాయిలో యోగాఅభ్యాసన కార్యక్రమాలు ప్రతిరోజు విజయవంతంగా జరుగుతున్నాయని అన్నారు. జిల్లాలో 8 లక్షల 50 వేల మంది యోగా కార్యక్రమంలో పాల్గొనేందుకు రిజిస్టరు చేసుకోవడం అభినందనీయం అన్నారు. జూన్ 21వ తేదీన జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేసి మన పశ్చిమగోదావరి జిల్లా మొదటి స్థానంలో నిలిచేలా ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉప సభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ యోగాను రోజువారి దినచర్యలో ఒక భాగంగా చేసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలు రావు అన్నారు. ప్రతి ఒక్కరు ఒక యోగ ప్రాధాన్యతను తెలుసుకొని అనుసరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ మండల జిల్లా స్థాయిలో మే 21 నుంచి యోగ అభ్యాసాలలో పాల్గొంటున్న జిల్లా ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు జూన్ 21 న జరిగే 2025 యోగాంధ్ర కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా లోని అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాలు అనుసరించి జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రజలు, పిల్లలు యోగా దైవానందిక జీవితంలో ప్రతిరోజు జరిగే యోగాబ్యాసాలలో పెద్ద ఎత్తున పాల్గొనడం జరుగుతుందన్నారు. యోగ అభ్యసనలో పాల్గొన్న వారందరూ కూడా జీవితంలో మంచి ఫలితాలను పొందుతారని జిల్లా జాయింట్ కలెక్టర్ అన్నారు. అనంతరం కాళ్ల మండలం బొండాడ జడ్పీహెచ్ హై స్కూల్ విద్యార్థులు చేసిన యోగ అభ్యాసనాలలో సూర్య నమస్కారాలను శాసనసభ ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, తదితరులు తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా టూరిజం శాఖ అధికారి ఏ అప్పారావు, యోగ డెమోలు ఉప్పలపాటి వెంకటేశ్వరరాజు, పి.రోహిణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం తొలి అడుగులోనే ఇన్ని షరతులా

**తల్లికి వందనం అమలులో అర్హులైన ప్రతీ ఒక్కరికీ పగడ్బందిగా అమలు చెయ్యాలి.**

**విద్యుత్ స్మార్ట్ మీటర్లను అప్పుడు వ్యతిరేకించి ఇప్పుడెందుకు పెడుతున్నారో ప్రజలకు మంత్రి నారా లోకేష్ చెప్పాలి.**


**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం డిమాండ్**



భీమవరం (రాయల్ జర్నలిజం)జూన్ 14: రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో అమలుచేస్తున్న తల్లికి వందనం తొలి అడుగులోనే ఇన్ని షరతులు పెట్టడం అన్యాయమని, అర్హులైన ప్రతీ కుటుంబానికి తల్లికి వందనం వర్తింపజేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం డిమాండ్ చేసారు. శనివారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గం సమావేశం ఆ ప్రతి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతకాయల బాబూరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్లను వెంటనే రద్దు చెయ్యాలని డిమాండ్ చేసారు. స్మార్ట్ మీటర్లు మొబైల్ రీచార్జ్ చేసుకున్నట్లే చేసుకోవాలని దీనివలన ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ మీటర్లు ఖరీదు అంతా ప్రజలపైనే పడే అవకాశం ఉందన్నారు. 15-20సంవత్సరాల కాలంలో 3లక్షల కోట్లు ప్రజలపై పడుతుందనే అంచనా ఉందని కాబట్టి ఎన్నికల్లో లోకేష్ చెప్పినట్లు స్మార్ట్ మీటర్లు పగలగొట్టాలనే పిలుపును అమలుచేయాలన్నారు. పట్టణాల్లో పన్నుల భారాలు విపరీతంగా పెంచుతున్నారని మండిపడ్డారు. ఇంటి అద్దె ఆధారంగా కాకుండా ఇంటి విలువ ఆధారంగా ఇంటి పన్నులను నిర్ణయించడం అన్యాయమన్నారు. తక్షణం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. తల్లికి వందనం బాగా కుదించడం తగదన్నారు. చిన్న, చిరు ఉద్యోగులకు కూడా ఈ స్కీమును అమలుచేయాలన్నారు. 2వేలు అభివృద్ధి పేరుతో కట్ చేయడం అన్యాయమన్నారు. ప్రైవేటు మేనేజ్ మెంటు ఖాతాల్లో డబ్బులు వెయ్యడం తగదని నేరుగా తల్లుల ఖాతాల్లో వెయ్యాలని డిమాండ్ చేసారు. ఫీజు రీయింబర్స్ మెంటు ఉన్నవారికి కూడా ఈ స్కీమును వర్తింపచేయాలన్నారు. జిల్లాలో ఉపాధి కూలీల బకాయిలు పెండింగ్ లో ఉన్నా యని తక్షణం విడుదల చేయాలన్నారు. రైతుల ధాన్యం బకాయిలను కూడా వెంటనే రైతులకు చెల్లించాలన్నారు. వర్షాకాలం ప్రారంభంలో ముంపు సమస్యలు లేకుండా కలవాలని, పంట కాలువలను బాగుచేసి మురుగునీరు వెళ్లేలా చేయాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, రుణాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికి అమలుచేకపోవడం దారుణమన్నారు. యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా గుర్తింపు కార్డులు ఇస్తామని మంత్రి అచ్చెన్నాయుడు ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. అన్నదాత సుఖీభవను వాస్తవ కౌలు దారులకు ఇవ్వాలన్నారు. జిల్లా కార్యదర్శి జె. ఎన్.వి. గోపాలన్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతి కుటుంబానికి 3సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేసారు. రేషన్ కార్డులు ప్రక్రియ వేగవంతం చెయ్యడంలో అధికారులు విఫలమవుతున్నారని మండిపడ్డారు. ఉపాధి పనులు చూపడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఉపాధి పనులు కల్పించడంలో జిల్లా అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. పేరుపాలెం నార్త్ ఉప్పుటేరులో వేటకు వెళ్ళి మృతి చెందిన మత్స్య కారుడు తిరుమాని రామకృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్, బి.వాసుదేవరావు, కర్రి నాగేశ్వరరావు, పీవీ ప్రతాప్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఒక యూనిట్ రక్తం ముగ్గురు జీవితాలను కాపాడుతుంది

- రక్తదానం చేయడం ప్రాణాలను కాపాడటమే ..
- 64 సార్లుకు పైగా రక్తదానం చేసిన 5 గురిని సత్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం (రాయల్ జర్నలిజం)జూన్ 14ఒక యూనిట్ రక్తం ముగ్గురు జీవితాలను కాపాడుతుందని, రక్తదానం అనేది ఒక స్వచ్ఛంద చర్య అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో 64 సార్లుకుపైగా రక్తదానం చేసిన 5 గురు రక్తదాతలను ఎమ్మెల్యే అంజిబాబు సత్కరించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ అపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని, రక్తదానం చేయడం ప్రాణాలను కాపాడటమేనని, రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయనే అపోహలు వీడాలన్నారు. 18 ఏళ్ళ నుండి 55ఏళ్ల లోపు ఎవరైనా రక్తదానం చేయవచ్చునని, మన భీమవరంలో ఎందరో 60 సార్లు కు పైగా రక్తదానం చేయడం గొప్ప వవిశేషమని వారిని ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని గ్రహీత అని, ఇచ్చే వ్యక్తిని దాత అని అంటారని, రక్తదాతలు




బోడపాటి పెదబాబు 64 సార్లు, కొప్పినిడి బాబీ 63 సార్లు, కెవిఎల్ 43 సార్లు, చల్లా రాము 25 సార్లు, చీడే చందు వాలంటరీ క్యాంప్ లు నిర్వహించారని అన్నారు. అనంతరం వారిని సత్కరించారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సీనీనటుడు అల్లం గోపాలరావు మృతికి

**సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా సమితి నివాళులు**



భీమవరం,(రాయల్ జర్నలిజం)జూన్ 14 సినీ నటుడు అల్లం గోపాలరావు మృతికి సీపీఐ జిల్లా సమితి తీవ్ర సంతాపం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసింది. సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ గోపాలరావు తొలినాళ్ళలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజానాట్యమండలిలో ప్రముఖ పాత్ర నిర్వహించారన్నారు. అభ్యుదయ భావాలు కలిగిన గోపాలరావు సమాజంలో మంచి మార్పుకు ఎనలేని కృషి నిర్వహిం చారన్నారు. సామాజిక రుగ్మతలు రూపుమాపేందుకు, సమాజంలో చైతన్యం నింపేందుకు ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి తనవంతు కృషి నిర్వహించిన గొప్ప అభ్యుదయవాది గోపాలరావు అన్నారు. ఆతర్వాత కాలంలో సినీ రంగంలో ప్రవేశించారని పలు చిత్రాల్లో, సీరియల్స్ లో నటించి నటుడుగా మంచి గుర్తింపు పొందారన్నారు. అభ్యదయ భావాలు కలిగిన గోపాలరావు మృతి సమాజానికి తీరనిలోటుగా పేర్కొంటూ భీమారావు నివాళులర్పించారు.

# ఆర్టీసీ ఈయూ నేత రవికుమార్ భౌతికకాయానికి నివాళులర్పించి కోనాల భీమారావు




నరసాపురం,(రాయల్ జర్నలిజం)జూన్ 14

ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కోశాధికారి, ఎఐఎస్ఎఫ్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రావి రవికుమార్ మృతికి సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు తీవ్ర సంతాపం కుటంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శనివారం చిట్టవరంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం. సీతారాం ప్రసాద్ తో కలసి రవికుమార్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ రవికుమార్ విద్యార్థి దశనుంచి ఎఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర నిర్వహించారన్నారు. విద్యార్థులెదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోరుతూ జరిగిన అనేక ఉద్యమాలు, పోరాటాల్లో ఎంతో నిబద్ధత, అంకితభావంతో పనిచేశారన్నారు. ఆర్టీసీ సంస్థలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తు ఉద్యోగ, కార్మిక సమస్యల పరిష్కారానికి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన అనేక పోరాటాల్లో తనవంతు క్రియాశీలక పాత్ర నిర్వహించారన్నారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నరసాపురం డిపో కార్యదర్శిగా, జిల్లా కోశాధికారిగా ఉద్యోగ, కార్మిక సమస్యలు పరిష్కారానికి ఎనలేని కృషి చేసిన రవికుమార్ మృతి తీర్చలేనిదంటూ నివాళులర్పించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నెక్కంటి సుబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు నెక్కంటి క్రాంతికుమార్ తదితరులు రవికుమార్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంతో భవిష్యత్ వున్న రవికుమార్ చిన్న వయసులోనే మరణించడం బాధాకరమన్నారు. రవికుమార్ మృతికి సంతాపం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు.

# వారాహి జ్యుయలరి ప్రదర్శన ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం (రాయల్ జర్నలిజం)జూన్ 14: భీమవరం ఆనంద ఇన్ పంక్షన్ హాల్లో వారాహి జ్యుయలరి ప్రదర్శనను రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) శనివారం ప్రారంభించారు. ఆభరణాలను ఎంతో ఇష్టంగా మహిళలు ఆదరిస్తారని, ఆకర్షణీయమైన ఆభరణాల ప్రదర్శనను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. వారాహి జ్యుయలరి క్లస్టర్ మేనేజర్ అనంత్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ లాలయ్య మాట్లాడుతూ రెండురోజులపాటు భీమవరంలో ఈ ఆభరణాల ప్రదర్శన అందుబాటులో ఉంటుందని, వారాహి జ్యుయలరి మూడు బ్రాంచ్ లు హైదరాబాద్, విజయవాడ, తిరుపతి లో ఉన్నాయని, త్వరలో భీమవరంలో కూడా ప్రారంభిస్తామని అన్నారు. ఈ రెండు రోజులపాటు జరిగే ఆభరణాల ప్రదర్శనలో గ్రాము బంగారంపై 150 తగ్గింపు అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# నెలకు రూ.8 వేలు.. వారికి గుడ్‌న్యూస్ చెప్పిన రేవంత్ సర్కార్

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం విద్యా ప్రమాణాల పెంపునకు కీలక చర్యలు చేపట్టింది. ఈ విద్యా సంవత్సరం నుంచి 210 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభించనుంది. ఈ తరగతుల కోసం ప్రతి పాఠశాలలో ఒక విద్యా వాలంటీర్ , ఒక ఆయాను నియమించనున్నారు. వాలంటీర్‌కు నెలకు రూ.8 వేలు, ఆయాకు రూ.6 వేలు గౌరవ వేతనం ఇవ్వనున్నారు. తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటుంది. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రీ-ప్రైమరీ తరగతులను కొత్తగా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ తరగతులు విద్యా వ్యవస్థ బలోపేతానికి, చిన్నారుల ప్రాథమిక విద్యా పునాదులను పటిష్టం చేయడానికి దోహదపడతాయని ప్రభుత్వం తాజాగా 210 ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెడుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ తరగతులకు సేవలందించేందుకు ప్రతి పాఠశాలలో ఒక విద్యా వాలంటీరును, ఒక ఆయాను నియమించనున్నారు. స్థానికంగా నిరుద్యోగులుగా ఉన్న వారికి అవకాశం కల్పించనున్నారు. విద్యా వాలంటీరుకు నెలకు రూ.8 వేల గౌరవ వేతనం, ఆయాకు నెలకు రూ.6 వేల గౌరవ వేతనం అందించనున్నట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. ఈ స్కూళ్లలో చిన్నారులకు అవసరమైన కుర్చీలు, ఇతర సౌకర్యాల కోసం ఒక్కో పాఠశాలకు రూ.1.5 లక్షలు ఖర్చు చేయనున్నారు. 210 ప్రీ-ప్రైమరీ తరగతులకు కేంద్ర విద్యాశాఖలోని సమగ్ర శిక్షా ప్రాజెక్టు ఆమోదిత మండలి అనుమతి తెలిపింది. ఈ ప్రాజెక్టు కింద రాష్ట్రానికి కేటాయించిన రూ.1,486 కోట్ల నుంచే ఈ నిధులు వినియోగించబడతాయి. సమగ్ర శిక్షాలోని కొన్ని కార్యక్రమాలకు కేటాయించిన నిధుల్లో కోత విధించి, ఆ మొత్తాన్ని ప్రీ-ప్రైమరీ తరగతులకు మళ్లిస్తున్నట్లు సమాచారం. ప్రీ-ప్రైమరీ తరగతుల ప్రారంభంతో పాటు తెలంగాణ ప్రభుత్వం విద్యా ప్రమాణాల పెంపునకు అనేక ఇతర చర్యలు కూడా చేపడుతోంది. ఈ ఏడాది 20 మంది కన్నా ఎక్కువ విద్యార్థులున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 571 కొత్త పాఠశాలలను ప్రారంభిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా బోధన ప్రమాణాలను పెంచడంపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల కు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని, హైస్కూల్ స్థాయి నుంచే ఈ నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. గురుకుల తరహా సదుపాయాలు డే స్కాలర్స్‌కూ అందించే విషయంపై అధ్యయనం చేయాలని సీఎం రేవంత్ అధికారులకు సూచించారు. ఈ కీలక చర్యలు తెలంగాణలో నాణ్యమైన విద్యను అందించడానికి దోహదపడనున్నాయి.

# నిత్యం తాగొచ్చిన తల్లిని వేధిస్తున్న తండ్రి.. తల్లి బాధ చూడలేక కొడుకు ఏం చేశాడంటే?



అమరావతి : మద్యాపాన వ్యసనం ఎన్నో జీవితాల్లో విషాదాన్ని నింపుతుంది. మద్యానికి అలవాటైన వ్యక్తులు తమ పచ్చని కాపురాల్లో వారే నిప్పులు పోసుకుంటున్నారు. మద్యానికి బానిసై కొందరు కుటుంబాలను వదిలేస్తుంటే, మరికొందరు కట్టుకున్న భార్యలను అనుమానిస్తూ వాళ్లను వేధింపులకు గురిచేస్తున్నారు. తాగాజా ఇలాంటి ఘటనే చిత్తూరు జిల్లాలో వెలుగు చూసింది. మద్యానికి బానిసైన తండ్రి తరచూ తాగి వచ్చి తల్లిని అనుమానిస్తూ, వేధించడాన్ని చూసి భరించలేక పోయయిన కొడుకు కన్న తండ్రిని హత్య చేసి పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. చిత్తూరులోని సంతపేట లెనిన్ నగర్ కాలనీలో ఉంటున్న వెంకట్ రెడ్డికి భార్య ఇద్దరు కొడుకులు ఉన్నారు. దాదాపు 50 ఏళ్లు పైగానే వయస్సున్న వెంకట రెడ్డి వృత్తి రీత్యా లారీ డ్రైవర్. వెంకట్ రెడ్డి భార్య సరస్వతి, మోహన్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి ఇద్దరు కొడుకులు ఉండగా పెద్దకొడుకు మోహన్ రెడ్డి కూడా లారీ డ్రైవర్. రెండో కొడుకు సోమశేఖర్ రెడ్డి మెడికల్ షాప్ లో పనిచేస్తున్నాడు. లారీ డ్రైవర్ గా ఉంటూ మద్యానికి బానిసైన వెంకట్ రెడ్డి భార్యపై అనుమానంతో నిత్యం గొడవపడేవాడు. మద్యం మత్తులో తల్లిపై చిందులు వేస్తున్న తండ్రి వెంకట రెడ్డి తీరును వారిస్తూ వచ్చిన ఇద్దరు కొడుకులు గతంలో తండ్రిపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. వెంకట్ రెడ్డికి పోలీసులు అప్పట్లో కౌన్సిలింగ్ కూడా ఇచ్చి పంపారు. అయినా తండ్రి వెంకట్ రెడ్డి తీరులో ఎలాంటి మార్పు రాలేదు, ఎప్పటిలాగానే నిత్యం తాగి వచ్చి తల్లి సరస్వతి చిత్రహింసలకు గురిచేస్తుండడాన్ని చూసి కొడుకులు భరించలేక పోయారు. మద్యం మత్తులో తండ్రి పైశాచికత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని భావించారు. అయితే రెండు రోజుల క్రితం ఫుల్లుగా తాగి వచ్చిన వెంకట్ రెడ్డి ఎప్పటి లాగానే కత్తి పట్టుకుని భార్య సరస్వతిని బెదిరించడం స్టార్ట్ చేశాడు. అది చూసిన చిన్న కొడుకు సోమశేఖర్ రెడ్డి సహనం కోల్పోయి తండ్రి వద్ద ఉన్న కత్తి లాగేసుకొని తండ్రి వెంకట రెడ్డి ముఖంపై కత్తితో నరికాడు. రక్తస్రావం అధికం కావడంతో వెంకటరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి చనిపోవడంతో అదే కత్తిని తీసుకొని పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సోమశేఖర్ రెడ్డి, తాను తండ్రిని హత్య చేశానని పోలీసుల ఎదుట లొంగిపోయాడు. నిందితుడు సోమశేఖర్ రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించిన తర్వాత సోమశేఖర్ రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఎన్ని ట్రాక్టర్ల ఇసుక ఫ్రీగా ఇస్తారు.. ఎలా పొందాలో తెలుసా..?



హైదరాబాద్: తెలంగాణలోని నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నిర్మాణ వ్యయం భారాన్ని తగ్గించేందుకు సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. లబ్ధిదారులకు 8 ట్రాక్టర్ల ఉచిత ఇసుకను అందించనుంది. గ్రామ కార్యదర్శి ఆమోద పత్రంతో ఎమ్మార్వో కార్యాలయం నుంచి టోకెన్లు పొంది, సమీప ఇసుక రీచ్‌ల నుంచి ఇసుకను పొందవచ్చు. తెలంగాణలోని నిరుపేదలందరికీ సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ పథకం కింద సొంత స్థలం ఉండి, ఇల్లు లేని వారికి ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తారు. దళితులు, గిరిజనులు, మైనారిటీలు, ఇతర బలహీన వర్గాలకు ఈ పథకంలో ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందిరమ్మ కమిటీలు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గానికి 3,500 ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేశారు. ప్రస్తుతం లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టారు. అయితే రూ.5 లక్షలతో ప్రస్తుతం ఇంటి నిర్మాణం చేపట్టడం చాలా కష్టమైన పని. నిర్మాణ వ్యయం భారీగా పెరిగింది. ఈ నేపథ్యంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. నిర్మాణ భారం తగ్గించేలా.. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని డిసైడ్ అయింది. ప్రతి లబ్ధిదారుడికి 8 ట్రాక్టర్ల ఇసుకను ఉచితంగా ఇవ్వనున్నారు. అయితే ఈ ఇసుకను పొందాలంటే గ్రామ కార్యదర్శి ఆమోదం తప్పనిసరి. లబ్ధిదారులు గ్రామ కార్యదర్శి నుంచి ఆమోద పత్రం తీసుకెళ్లి మండల ఎమ్మార్వో కార్యాలయంలో ఇవ్వాల్సి ఉంటుంది. ఆ పత్రాన్ని పరిశీలించి ఎమ్మార్వో టోకెన్లు జారీ చేస్తారు. ఆ టోకెన్ల ద్వారా సమీప వాగుల్లో, ఇసుక రీచ్‌ల ద్వారా ఉచితంగా 8 ట్రాక్టర్ల ఇసుకను తీసుకోవచ్చు. అయితే ట్రాన్స్‌పోర్టు ఛార్జీలను లబ్ధిదారుడే భరించాల్సి ఉంది. ఇక ఇందిరమ్మ ఇండ్ల ఇంటి నిర్మాణానికి కేటాయించిన రూ. 5 లక్షలను నాలుగు దశల్లో లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. పునాది పూర్తయిన తర్వాత రూ. 1 లక్ష, గోడలు నిర్మించిన తర్వాత రూ. 1.25 లక్షలు, స్లాబ్ దశలో రూ. 1.75 లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మిగిలిన మొత్తం లబ్ధిదారులకు ఇస్తారు. వచ్చే మూడున్నరేళ్లలో మరో 20 లక్షల ఇళ్లను కేటాయించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. నిర్మాణ పనులు ప్రారంభించడానికి నిధులు లేని లబ్ధిదారులకు ఆర్థిక భారం తగ్గించడానికి గ్రామ సమాఖ్యలు, స్త్రీనిధి, బ్యాంక్ లింకేజీ ద్వారా రూ. 1 లక్ష వరకు రుణం అందించే ప్రణాళికలు కూడా ఉన్నాయి. కాగా, సిమెంట్, స్టీల్ వంటి నిర్మాణ సామగ్రిని తక్కువ ధరకే లభించేలా చూస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

# గురుకులాల్లో డే స్కాలర్లకూ అవి ఇవ్వొచ్చు.. అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు



హైదరాబాద్: తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. బోధన ప్రమాణాలు పెంచడం, విద్యార్థులకు భాషా జ్ఞానంతో పాటు నైపుణ్యాభివృద్ధి కల్పించడంపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. గురుకులాల తరహా సదుపాయాలు డే స్కాలర్స్‌కూ అందించే అంశంపై అధ్యయనం చేయాలని సూచించారు. తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను గణనీయంగా పెంచడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడానికి అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత ఖర్చయినా వెనకాడేది లేదని ఆయన పునరుద్ఘాటించారు. పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యా శాఖ ఉన్నతాధికారులతో సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు అందిస్తుండటంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే ఈ సదుపాయాలన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు వారి బాధ్యతలను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇస్తే, వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని చెప్పారు. విద్యా ప్రమాణాల పెంపు లక్ష్యంతో, రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ విద్యార్థులున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలను ప్రారంభిస్తున్నట్లు సీఎం రేవంత్ వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని, బోధన ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. హైస్కూల్ స్థాయి నుంచే నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్తులో విద్యార్థులు తమకు నచ్చిన రంగంలో రాణించగలరని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా జరుగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్‌లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వంటి వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి, ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# రంగారెడ్డి జిల్లాలో మామిడిపండ్ల లారీ బోల్తా.. సంచులు, బుట్టలతో ఎగబడ్డ జనాలు




హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా కొత్తూరు తిమ్మాపురం వద్ద మామిడి పళ్ళ లారీ బోల్తా పడటంతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది. షాద్ నగర్ వైపు వస్తుండగా అతివేగం కారణంగా ఈ ప్రమాదం జరిగింది. డ్రైవర్ కు గాయాలు అయ్యాయి. ఇక స్థానికులు అతడికి సాయం చేయాల్సింది పోయి మామిడి పండ్ల కోసం ఎగబడ్డారు. దీంతో రోడ్డుపై భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి సహాయక చర్యలు ప్రారంభించారు. మామిడిని.. పండ్లలో రారాజు అంటారు. ఇక మామిడి పండు అంటే ఇష్టపడని వారుండరు. మిగతా పళ్లలో చాలా వరకు అన్ సీజన్‌లో కూడా దొరుకుతున్నాయి. కానీ మామిడి మాత్రం అలా కాదు. దాని రుచి చూడాలంటే వేసవి వరకు ఆగాల్సిందే. ఏప్రిల్ నుంచి జూన్ నెల చివర వరకు మాత్రమే మామిడి పండ్లు లభ్యం అవుతాయి. ఆ తర్వాత మళ్లీ కనిపించవు. ఇక త్వరలోనే మామిడి సీజన్ పూర్తి కావొస్తుంది. ఇప్పటికే మ్యాంగో లవర్స్.. సీజన్ ముగింపుకు వస్తుండటంతో మామిడిపండ్లను ఓ పట్టుపడుతున్నారు. ఎంత ధరైనా చెల్లించేందుకు రెడీ అవుతున్నారు. ఇలాంటి తరుణంలో ఎక్కడైనా మామిడి పండ్ల లారీ బోల్తా పడితే.. నా సామి రంగ.. ఇంకేముంది.. పరిగెత్తుకెళ్లి అందిన కాడికి పండ్లను ఇంటికి తెచ్చుకుంటాము కదా. త్జాజాగా ఓ చోట ఇదే సీన్ రిపీట్ అయ్యింది. మామిడి పండ్ల లారీ బోల్తా పడటంతో.. జనాలు పండగ చేసుకున్నారు. ఆ వివరాలు..ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా , కొత్తూరు తిమ్మాపురం జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. నేడు శనివారం నాడు ఆ రోడ్డులో వెళ్తున్న మామిడి పళ్ల లారీ తిమ్మాపూర్ దగ్గర బోల్తా పడింది. దీంతో నేషనల్ హైవే మీద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ మామిడి పళ్ల లారీ షాద్ నగర్ వైపు వస్తుండగా ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. పరిమితికి మించిన వేగంతో దూసుకువచ్చిన లారీ.. తిమ్మాపూర్ వద్ద బోల్తా పడింది. ఇక ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడని సమాచారం. ఈప్రమాదం శనివారం ఉదయం జరగడంతో.. ఆ సమయంలో ఆ రోడ్డు మీద వెళ్లే స్కూల్ బస్సులకు చాలా ఇబ్బంది కలిగింది. దాదాపు 3 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయినట్లు తెలుస్తోంది. లారీ బోల్తా పడ్డట్టు గమనించిన స్థానికుల వెంటనే దీని గురించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారు సంఘటనా స్థలానికి చేరుకుని.. క్రేన్ సహాయంతో లారీని లేపేందుకు ప్రయత్నించారు. ఇదిలా ఉంచితే నేషనల్ హైవే మీద మామిడి పళ్ల లారీ బోల్తా పడిందని తెలియగానే.. చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు పెద్దసంఖ్యలో అక్కడకు చేరుకు న్నారు. రోడ్డుపై పడ్డ మామిడి పండ్ల కోసం ఎగబడ్డారు. సంచు లు, బుట్టల పట్టుకుని వచ్చి.. అందినకాడికి మామిడిపళ్లను వాటిల్లో నింపుకుని అక్కడ నుంచి చక్కా పోయారు. అయ్యో ప్రమాదం జరిగిందే.. కనీసం లారీలో ఎవరైనా ఉన్నారోమే చూద్దాం.. గాయపడ్డ వారికి సాయం చేద్దాం అనే ఆలోచనే లేదు. గాయపడ్డ లారీ డ్రైవర్‌ని పట్టించుకోకుండా మామిడిపండ్లు ఎత్తుకెళ్లే పనిలో బిజీగా అయ్యారు.

# కొమ్మినేని తీర్పులో సుప్రీం చెప్పిందేంటి ?



అమరావతి : ఏపీ రాజధాని అమరావతిని వేశ్యల రాజధానిగా అభివర్ణిస్తూ సాగిన సాక్షి టీవీ డిబేట్ ను నిర్వహించిన సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుని అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన కూటమి ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో నిన్న ఎదురుదెబ్బ తగిలింది. ఈ డిబేట్ నిర్వహించారనే కారణంతోనో, ప్యానలిస్ట్ కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలకు నవ్వుతూ స్పందించారనే కారణంతోనే కొమ్మినేనిని అరెస్టు చేయడం కుదరదంటూ సుప్రీంకోర్టు ఆయనకు ఊరట కల్పించింది.అదే సమయంలో సుప్రీంకోర్టు కొమ్మినేనిని విడుదల చేయాలంటూ ఇచ్చిన తీర్పులో చేసిన వ్యాఖ్యలపై రాజకీయాలు మొదలైపోయాయి. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కచ్చితంగా కొమ్మినేనితో పాటు విపక్ష వైసీపీకి ఊరటనిచ్చింది. అయితే అధికార టీడీపీతో పాటు కూటమి పార్టీలు ఈ తీర్పులో అంశాల్ని విడతీసి తమకు అనుకూలమని చెప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా తీర్పులో ఐదో పేరాను ఉదహరిస్తున్నాయి.టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలు, సానుభూతిపరులు కొమ్మినేని విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో ఐదో పేరాను వైరల్ చేస్తున్నాయి. ఇందులో టీవీ డిబేట్లు చేసే పిటిషనర్ తాను స్వయంగా ఎలాంటి పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేయడం కానీ ఇతరుల్ని చేయనివ్వడం కానీ చేయకూడదంటూ సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. ఇప్పుడు ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ సుప్రీంకోర్టు తీర్పు కొమ్మినేనిని చీవాట్లు పెట్టేలా ఉందని అభివర్ణిస్తున్నాయి.మరోవైపు వైసీపీ వర్గాలు మాత్రం ఇదే తీర్పులో నాలుగో పేరాను వైరల్ చేస్తున్నాయి. ఇందులో పిటిషనర్ కొమ్మినేని ఇక్కడ అమరావతిపై పెట్టిన డిబేట్ లో తాను స్వయంగా ఎలాంటి పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేయలేదని, కాబట్టి ఆయన భావప్రకటనా స్వేచ్ఛను రక్షించుకునేందుకు అర్హుడని తెలిపింది. కాబట్టి ఆయనపై దాఖలైన కేసులో బెయిల్ మంజూరు చేయాలని కింది కోర్టును ఆదేశించింది.

# వరద తగ్గడంతో బయటపడ్డ పురాతన ఆలయం..



హైదరాబాద్: కరీంనగర్ శివారులో లోయర్ మానేరు డ్యామ్ ఉంది. ఈ మానేరు డ్యామ్ కింద.. పలు గ్రామాలు మునిగిపోయాయి.. పురాతన ఆలయాలు కూడా నీటి కింద మునిగిపోయాయి.. ఇప్పుడు నీరు తగ్గడంతో.. ఆ ఆలయాల ఆనవాళ్లు కనబడుతున్నాయి.. డ్యామ్‌లో ఎంతో పురాతనమైన గుడిలో తాపాల లక్ష్మినర్సింహాస్వామి కొలువై ఉన్నారు. ఈ స్వామి వారు కొండపైన ఉన్నారు. కొండ సమీపంలో.. కూడా చిన్న, చిన్న దేవాలయాలు ఉన్నాయి.. ఈ పురాతన ఆలయం సమీపంలో పెద్ద.. పెద్ద రాళ్లు ఉన్నాయి.. ఈ రాళ్లను తొలగించింది గుప్త నిధుల ముఠా. ఎవరూ లేని సమయంలో.. సుమారుగా.. ఐదారు మీటర్ల వరకు.. ఈ తవ్వకాలు చేశారు. అంతేకాకుండా.. పెద్ద.. పెద్ద బండరాళ్లను తొలగించారు. ఈ బండ కింద%ొ% మట్టి పెంకులు లభించాయి.. అయితే.. జంతువులను కూడా బలి ఇచ్చినట్లు ప్రచారం సాగుతుంది.ఈ ప్రాంతంలో ఎవరూ ఉండరు.. దీంతో.. ఎవరూ లేని సమయంలో తవ్వకాలు చేశారు.. ఇక్కడ తవ్వకాలు చేయడంతో.. సమీపంలో రైతులు భయంతో వణికిపోతున్నారు. ఆ.. ప్రాంతానికి వెళ్లలేకపోతున్నారు.. ఇంత పెద్ద గుంత తవ్వడంతో.. పలు అనుమానాలకు తావి స్తుంది. ఏదో నిధి కూడా దొరికిందనే ప్రచారం సాగుతుంది.. ఈ తవ్వకాలు చూసిన వెంటనే స్థానిక రైతులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.. నిందితుల వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.. పురాతన పెంకులు లభించడంతో.. ఏదో ఒకటి దొరికే ఉంటుందనే ప్రచారం సాగుతుంది. అమవాస్య కంటే ముందు.. ఈ తవ్వకాలు చేసినట్లు.. స్థానికులు చెబుతున్నారు. అనుమానితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఇటీవల కాలంలో.. గుప్త నిధుల ముఠా.. వివిధ పురాతన ప్రాంతాలను టార్గెట్ చేస్తూ.. తవ్వకాలు చేస్తున్నారు.. గతంలో పలువురిపైన కేసులు నమోదు చేశారు. ఎవరైనా అనుమానితులు సంచరిస్తే తమకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరుతున్నారు. ఇక్కడ గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు చేశారని.. స్థానిక రైతులు చెబుతున్నారు. ఖచ్చితంగా ఎంతో ఒక్క నిధి దొరికిందనే అంటున్నారు. ఈ ముఠాపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు గుడ్‌న్యూస్.. కోర్టు ఆదేశాలతో త్వరలోనే ప్రక్రియ షురూ!

అమరావతి : అగ్రిగోల్డ్ బాధితులకు గుడ్‌న్యూస్. దశాబ్దాల పోరాటానికి త్వరలో న్యాయం జరగనుంది. కడుపుకట్టుకుని కూడబెట్టుకున్న సొమ్ము.. మళ్లీ తిరిగి ఇచ్చేందుకు సర్వం సిద్ధమవుతోంది. మరి బాధితులకు ఏవిధంగా నష్టపోయిన సొమ్ము అందించనున్నారు. దీనికి ప్రభుత్వ కార్యాచరణ ఎలా ఉండబోతోంది..? తెలుసుకుందాం.ఆస్తుల పునరుద్ధరణ ద్వారా ఊరట లభించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్(ఈడీ) ద్వారా జప్తు చేసిన అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను బాధితులకు పంపిణీ చేయడానికి కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ ఆస్తుల మార్కెట్ విలువ సుమారు రూ. 6 వేల కోట్లుగా అంచనా వేయడం జరిగింది. ఈడీ హైదరాబాద్ జోన్ కార్యాలయం, అగ్రి గోల్డ్ గ్రూప్ కంపెనీలు నడిపిన పొంజీ స్కీమ్ బాధితులకు సంబంధించి రూ.611 కోట్ల విలువైన ఆస్తులను పునరుద్ధరించడం ద్వారా మరోసారి విజయాన్ని సాధించింది. అటాచ్‌మెంట్ సమయంలో వీటి విలువ రూ.611 కోట్లు కాగా, ప్రస్తుత మార్కెట్ విలువ రూ.1,000 కోట్లు మించిపోయే అవకాశం ఉంది.ఈ ఏడాది మే నెలలో ఈడీ, మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002 సెక్షన్ 8(8) కింద ప్రత్యేక పీఎంఎల్ఏ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఇందులో అటాచ్ చేసిన స్థిర, చర ఆస్తులను ఆంధ్రప్రదేశ్ సీఐడీకి విడుదల చేసి, ఆస్తులను బాధితులకు తిరిగి అప్పగించే నిమిత్తంగా ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ డిపాజిటర్ల పరిరక్షణ చట్టం , 1999 ప్రకారం పునరుద్ధరించాలని కోరింది. హైదరాబాద్‌లోని మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ప్రత్యేక పీఎంఎల్ఏ కోర్టు, ఈ పిటిషన్‌ను జూన్ 10, 2025న ఆమోదించింది. ఈ మేరకు 397 స్థిర ఆస్తుల పునరుద్ధరణకు మార్గం సుగమం అయింది. వీటిలో 380 ఆస్తులు ఆంధ్రప్రదేశ్‌లో, 13 తెలంగాణలో, 4 కర్ణాటక రాష్ట్రాల్లో ఉన్నాయి. వీటిలో వ్యవసాయ భూములు, నివాస, వాణిజ్య స్థలాలు, అపార్ట్‌మెంట్లు ఉన్నాయి.అగ్రి గోల్డ్ గ్రూప్‌పై ఈడీ 2018లో దర్యాప్తు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, అండమాన్ %డ% నికోబార్ లలో నమోదైన పలు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈ కేసు విచారణకు వచ్చింది. అగ్రి గోల్డ్ కంపెనీలు అసలైన రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో పొంజీ స్కీమ్ నడిపి దాదాపు 19 లక్షల ఖాతాదారుల నుంచి రూ.6,380 కోట్లను వసూలు చేశాయి. 130కి పైగా కంపెనీలను ఏర్పాటు చేసి ప్రజల వద్ద నుండి 'ప్లాట్ అడ్వాన్స్' పేరుతో డిపాజిట్లు వసూలు చేశారు. వేలాది కమిషన్ ఏజెంట్లను నియమించి ప్రజలను మోసం చేశారు. ఈ డబ్బులను వారు ప్రజలకు తెలియకుండా పవర్, డైరీ, ఆరోగ్యం, ఎంటర్‌టైన్‌మెంట్, వ్యవసాయ రంగాల్లో పెట్టుబడులు పెట్టారు. ఒప్పందం ప్రకారం డబ్బును వెనక్కి ఇవ్వడంలో విఫలమయ్యారు.ఆస్తుల విలువ: ఈడీ దర్యాప్తులో భాగంగా దాదాపు రూ.4141.2 కోట్ల విలువైన స్థిర, చర ఆస్తులను అటాచ్ చేసింది. 2020 డిసెంబర్‌లో అవ్వ వెంకట రామారావు, అవ్వ శేషు నారాయణ రావు, అవ్వ హేమ సుందర వర ప్రసాద్‌ను అరెస్ట్ చేసింది. 2021 ఫిబ్రవరిలో 14 మందిపై ప్రత్యేక పీఎంఎల్ఏ కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. 2024 మార్చిలో మరో 22 మందిపై సప్లిమెంటరీ చార్జ్‌షీట్ సమర్పించారు.అంతకు ముందు 2025 ఫిబ్రవరిలో రూ.3,339 కోట్ల విలువైన ఆస్తులను బాధితులకు పునరుద్ధరించారు (ప్రస్తుత విలువ రూ.6,000 కోట్లు). తాజా పునరుద్ధరణతో కలిపి మొత్తం రూ.3,950 కోట్ల విలువైన ఆస్తులు బాధితులకు తిరిగి అప్పగించబడ్డాయి.




వాటి ప్రస్తుత మార్కెట్ విలువ రూ.7,000 కోట్లకు పైగా ఉంటుంది. ఈ చర్యలు నేరస్థుల వద్ద నుండి దోచుకున్న ఆస్తులను తిరిగి న్యాయబద్ధంగా బాధితులకు అప్పగించడంలో ఈడీ తీసుకున్న ప్రాముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు.అగ్రిగోల్డ్ స్కామ్ బాధితులకు ఈడీ ఆస్తుల పంపిణీ ప్రక్రియ ఒక చారిత్రక అడుగుగా నిలుస్తుంది. రూ. 7,000 కోట్లకు పైగా విలువైన ఆస్తులను బాధితులకు అందించే ఈ ప్రక్రియ, దశాబ్దకాలంగా కొనసాగుతున్న న్యాయ పోరాటానికి ఒక సానుకూల మలుపు. రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలు, ఈడీ, సీఐడీ సమన్వయంతో ఈ ప్రక్రియను వేగవంతం చేయడం ద్వారా బాధితులకు త్వరిత న్యాయం అందుతుందని ఆశిస్తున్నారు. ఈ కృషి, ఆర్థిక మోసాల బాధితులకు న్యాయం అందించడంలో ఒక ఆదర్శంగా నిలుస్తుంది, అలాగే భవిష్యత్తులో ఇలాంటి స్కామ్‌లను నిరోధించేందుకు కఠిన చర్యల అవసరాన్ని గుర్తు చేస్తుంది.

# తోతాపురి పెట్టిన చిచ్చు.. ఏపీ, కర్ణాటక మధ్య ముదురుతున్న మామిడి పళ్ల వివాదం!



అమరావతి : తోతాపురి మామిడి, స్థానికంగా బెంగుళూరు లేదా శాందర్న అని కూడా పిలువబడుతుంది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు సరిహద్దు జిల్లాల్లో ఇది విస్తృతంగా సాగు చేయబడుతుంది. పొడవైన ఆకారం, చివర చిలుక ముక్కును పోలిన కొన దీని ప్రత్యేకతలు. ఈ రకం మామిడి పండ్లు ఎక్కువగా జ్యూస్ పల్ప్ తయారీకి ఉపయోగిస్తారు. దేశవ్యాప్తంగా పంపిణీ చేసే మామిడి పానీయాల తయారీకి తోతాపురి మామిడి పండ్లు ప్రధానంగా వినియోగిస్తారు. బహుళజాతి కంపెనీలతో సహా ఆహార, పానీయాల ప్రాసెసర్లు ఈ మామిడి పండ్లను రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలో అనేక మామిడి ప్రాసెసింగ్, పల్ప్ తయారీ కంపెనీలు ఉన్నాయి, ఇవి స్థానిక మార్కెట్ల నుంచి తోతాపురి మామిడి పండ్లను సేకరిస్తాయి.

నిషేధం వెనుక కారణం!

చిత్తూరు జిల్లా అధికారులు, రెవెన్యూ, అటవీ, మార్కెటింగ్, పోలీసు శాఖల మద్దతుతో కర్ణాటక నుంచి వచ్చే తోతాపురి మామిడి పండ్ల ప్రవేశాన్ని నిషేధించారు. ఈ నిషేధానికి ప్రధాన కారణం కర్ణాటక మామిడి పండ్లు ఆంధ్రప్రదేశ్‌లో పండించే మామిడి పండ్ల కంటే చౌకగా ఉండటమే."ప్రతి సంవత్సరం, ప్రాసెసర్లు తోతాపురి మామిడి పండ్లను కొనుగోలు చేయాల్సిన ధరను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటిస్తుంది" అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వర్గాల నుండి అందిన సమాచారం. "ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం కిలోకు రూ. 8 ధరను ప్రకటించింది. తక్కువ ధర అధిక సరఫరాను దృష్టిలో ఉంచుకుని, రైతులకు కిలోకు అదనంగా రూ. 4 అందించడానికి ప్రభుత్వం అంగీకరించింది" అని ఆ వర్గాలు తెలిపాయి. అయితే, కర్ణాటకలో కిలో ధర కేవలం రూ. 5 నుండి రూ. 6 మాత్రమే ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాదిస్తోంది."ఒకవేళ కర్ణాటక మామిడి పండ్లను ఆంధ్రప్రదేశ్ మార్కెట్లోకి అనుమతిస్తే, ప్రాసెసర్లు ఎక్కువ ధర ఉండే మన రాష్ట్ర మామిడి పండ్ల కంటే తక్కువ ధర ఉండే కర్ణాటక మామిడి పండ్లనే ఇష్టపడతారు. ఇది ఆంధ్ర రైతులను కష్టాల్లోకి నెడుతుంది" అని ఏపీ ప్రభుత్వ వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి. 5.5 లక్షల టన్నుల మామిడి పండ్లను సేకరించాలని ప్రభుత్వం అంచనా వేస్తోంది, ఇందుకోసం సుమారు రూ. 220 కోట్లు ఖర్చు చేయనుంది.

ఉద్రిక్తతలు పెంచుతున్న 'మామిడి యుద్ధం'

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య జూన్ 11న, ఆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాలిని రజనీష్ జూన్ 10న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌లకు లేఖలు రాశారు. ఈ నిషేధాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు కోరారు. "ఈ ఆకస్మిక, ఏకపక్ష నిర్ణయం కర్ణాటకలోని మామిడి రైతులకు, ముఖ్యంగా తోతాపురి మామిడిని పెద్ద మొత్తంలో సాగు చేసే సరిహద్దు ప్రాంతాల రైతులకు గణనీయమైన ఇబ్బందులను సృష్టించింది" అని సిద్ధరామయ్య పేర్కొన్నారు. "ఈ రైతులు తమ ఉత్పత్తులను విక్రయించడానికి చిత్తూరులోని ప్రాసెసింగ్ యూనిట్లపై దీర్ఘకాలంగా ఆధారపడ్డారు" అని ఆయన తెలిపారు."ప్రస్తుత ఆంక్ష ఈ సుస్థిర సరఫరా గొలుసును దెబ్బతీసింది మరియు వేలాది మంది రైతుల జీవనోపాధిని నేరుగా ప్రభావితం చేస్తూ పంట నష్టాలను తీవ్రతరం చేస్తుంది" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కర్ణాటక రైతులు కూడా ప్రతీకార చర్యలకు దిగవచ్చని, ఆంధ్రప్రదేశ్ నుండి కర్ణాటకకు వచ్చే కూరగాయలు ఇతర వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలను అడ్డుకోవచ్చని ప్రధాన కార్యదర్శి రజనీష్ తన లేఖలో హెచ్చరించారు. ఇది "అంతర్-రాష్ట్ర ఉద్రిక్తతలను పెంచుతుంది" అని ఆమె అన్నారు.కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డిఎలో కీలక భాగస్వామి అయిన తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉండగా, కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. పార్లమెంటులో ప్రత్యర్థులుగా ఉన్న ఈ రెండు పార్టీలు పాలించే రాష్ట్రాల మధ్య ఈ వివాదం మరింత ఉద్రిక్తతకు దారితీసే అవకాశం ఉంది.

# ఆ 40 మందిపై మా 40,000 మంది ప్రతిస్పందించివుంటే ఏం జరిగేది..

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో ఉన్న తెలుగుదేశం–జనసేన– భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు.చంద్రబాబు పాలనలో వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యం అయిపోయాయని జగన్ ఆరోపించారు. రాజకీయ కక్షలతో చంద్రబాబు, ఆయన పార్టీ నాయకులు చేస్తున్న నేరపూరిత చర్యలు, ఆలోచనల కారణంగా లా అండ్ ఆర్డర్ కుప్పకూలిపోయిందని విమర్శించారు. రాష్ట్రంలో ఎవ్వరికీ రక్షణ, భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రకాశం జిల్లా పొదిలిలో తన కాన్వాయ్ పై జరిగిన దాడి పట్ల జగన్ తీవ్రంగా స్పందించారు. అభ్యంతరం వ్యక్తం చేశారు. పొగాకు పంటకు కనీస మద్దతు ధరలు లభించక రైతులు అన్యాయానికి గురవుతుంటే, వారిని పరామర్శించి భరోసా ఇవ్వడానికి ప్రకాశం జిల్లా పొదిలికి వెళ్తే, ఆ కార్యక్రమాన్ని డైవర్ట్ చేయడానికి మీరు కుట్ర చేయడం భావ్యమా? అని చంద్రబాబును ప్రశ్నించారు.రైతులను పరామర్శించే ఈ కార్యక్రమానికి సంఘీభావంగా దాదాపు 40,000 మంది రైతులు, ప్రజలు తరలివచ్చారని, తాము వెళ్తున్న మార్గంలో మీరు 40 మంది టీడీపీ కార్యకర్తలను పెట్టి, వారిని ఉసిగొల్పి, రాళ్లు విసిరి గలాటా చేయించారని ధ్వజమెత్తారు. ప్రజలు, రైతులు ఆ పన్నాగాన్ని అర్థం చేసుకుని అత్యంత సంయమనంతో వ్యవహరించారని



పేర్కొన్నారు.హింసను సృష్టించడానికి పంపిన ఆ 40 మంది చేసిన దుశ్చర్యలపైన, అక్కడున్న 40,000 మంది ప్రజలు, రైతులు ప్రతిస్పందించి ఉంటే ఏం జరిగి ఉండేది చంద్రబాబు గారూ?.. అని జగన్ పేర్కొన్నారు. రైతుల సమస్యలపై గొంతెత్తితే దాన్ని డైవర్ట్ చేయడానికి ఇలా చేయించడం దుర్మార్గం కాదా? అని ప్రశ్నించారు.పైగా ఉల్టా రాళ్లు మీవాళ్లు విసిరితే, మీరు ఉసిగొల్పిన మీ కార్యకర్తలు గొడవలు చేసే ప్రయత్నం చేస్తే, అన్యాయంగా రైతులపై, ప్రజలపై కేసులు పెడతారా?.. అని జగన్ నిలదీశారు. పొదిలి పర్యటన, పొగాకు రైతుల పరామర్శ, భరోసా కార్యక్రమానికి వచ్చిన రైతులను, ప్రజలను రౌడీలుగా అభివర్ణించడం దిగజారుడుతనం కాదా అని పేర్కొన్నారు.రోమ్ నగరం తగలబడుతూ ఉంటే చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టుగా చంద్రబాబు వ్యవహారశైలి ఉందని జగన్ మండిపడ్డారు. ఆ రైతుల సమస్యలను పట్టించుకోకుండా, తిరిగి వారిపైనే ఎదురు కేసులు పెట్టడం ఒక్క చంద్రబాబుకు మాత్రమే చెల్లుతుందని ఎద్దేవా చేశారు.

# Is Chirag Paswan emerging as the BJP's CM Face in Bihar?

Young, dynamic, and often referred to as the "Hanuman of PM Modi," Chirag Paswan seems poised to emerge as the BJP's potential Chief Ministerial face for Bihar. The BJP currently lacks a compelling CM candidate from within its ranks to present to Bihar's electorate. After the demise of Sushil Modi, it has failed to fill the void. The Bihar Assembly elections, covering 245 constituencies with over 7.64 crore registered voters, are expected to be held by November 2025. As the political climate begins to shift, the BJP appears to be preparing to position Chirag Paswan as a serious contender to lead the state.

Nitish Kumar and BJP's Dilemma

The current Chief Minister Nitish Kumar, popularly known as "Sushasan Babu," has gained a reputation for frequent political realignments. Having shifted alliances between the Rashtriya Janata Dal (RJD) and the BJP, Nitish's credibility has taken a hit. His past partnerships, especially with Lalu Prasad Yadav's RJD and his son Tejashwi Yadav as Deputy CM, followed by a return to the BJP-led NDA, have created a trust deficit both within the electorate and among his allies. Although the BJP has stuck with Nitish Kumar for pragmatic reasons, the party is known to be uncomfortable with his unpredictable political manoeuvres. With Samrat Chaudhary, a senior BJP leader and Deputy Chief Minister, lacking the mass appeal to rival Nitish, the BJP is in urgent need of a charismatic, youth-driven leader who can bridge this gap and Chirag Paswan fits the bill.

Why Chirag Paswan?

Chirag Paswan brings a unique mix of youthful energy, soft-spoken charisma, and a clean image. The son of the late Ram Vilas Paswan, he leads a splinter group of the Lok Janshakti Party (LJP) and has demonstrated unwavering loyalty to Prime Minister Modi. Despite being a Union Cabinet Minister, Chirag is reportedly discontent with his current portfolio — Food Processing Industries, a ministry often considered low in political weight. His preference is clear: to play a larger, more influential role in his home state. According to party insiders, two primary scenarios are under discussion between the BJP high command and Chirag Paswan:

Full Merger into BJP

Chirag merges his party, LJP (Ram Vilas), into the BJP and is officially declared the party's CM candidate for Bihar. This option would likely offer Chirag greater political stability and authority but requires his total integration into the BJP, which some of his party colleagues may resist.

CM face of the alliance

Chirag contests the elections as an NDA ally, projected as the CM face. However, this route is fraught with challenges-primarily the seat-sharing dilemma. As the dominant partner, the BJP would demand a major share of constituencies and ministerial portfolios, potentially limiting Chirag's influence in a future coalition Government.

A Calculated Risk or Strategic Shift?

Chirag's potential elevation to the top post could serve multiple purposes for the BJP. It would allow the party to refresh its leadership in Bihar, address the vacuum created by Nitish Kumar's waning influence, and tap into the Dalit vote bank, a demographic traditionally loyal to his father, Ram Vilas Paswan. While Chirag Paswan has not publicly committed to either path, his growing restlessness within the Union Cabinet and increasing clout in Bihar politics indicate that a shift is imminent. A merger, though complex, might offer him a long-term political future with deeper roots in Bihar's governance. In the 2020 Bihar elections, LJP managed to win just one seat and its nine candidates were placed second. In the last General elections, Chirag Paswan's LJP got five seats. To sum it up, LJP merger with the BJP could mean a win-win situation for both parties as Chirag's candidates would get a fair share of upper caste votes in the name of the BJP and the BJP could benefit from Chirag's vote bank and the legacy of his father, late Ram Vilas Paswan. As the 2025 Bihar Assembly elections draw closer, the question looms large: Will Chirag Paswan become the face of BJP's new Bihar?

# From Eden to Eternity: A Fan's Fifty-Year Journey with Indian Cricket

I still vividly remember the first day of the third Test at Eden Gardens, Calcutta — the moment my lifelong romance with cricket began. It was the winter of 1974, during the India-West Indies Test series. I was just eight years old, a curious boy drawn by the electric buzz of the crowd and the anticipation of something big. The chill in the December air did nothing to dampen the excitement. That morning, unknowingly, I stepped into a world that would accompany me through the next five decades. That game, that series — it wasn't just cricket. It was the spark that lit an eternal flame.India, under the regal leadership of Mansoor Ali Khan Pataudi, was down 0-2 in the five-match series. The team had lost in Bangalore and Delhi, and the third Test at Eden Gardens was a must-win. The West Indies, led by the charismatic Clive Lloyd, were a powerhouse brimming with pace and power. India won the toss and batted. What followed was a spirited fight-back, and India clinched a memorable win. The stadium was packed — 80,000 fans roared with every stroke and wicket. I can still hear those cheers echoing in my ears.The series then moved to Chepauk, Madras — a ground that favours the artistry of spin. There, Gundappa Viswanath played an elegant 97, full of delicate wristwork and clever placements, helping India level the series 2-2. And then came the decider at Bombay's Brabourne Stadium, a historic venue that predates the Wankhede. That was my initiation into the magic of radio commentary, listening to the crackle of Sunil Gavaskar's blade as he took guard.Though India lost the final Test, and the series 3-2, something even more lasting had been born — my love for cricket. It wasn't just about scores or wins. It became a part of who I was, something woven into the fabric of my being. From that day on, I've followed every Test match, every Indian series — first as a wide-eyed child, then a college student, a public servant, and now a senior officer nearing the end of a long career. Cricket has been my constant. Through this fifty-year journey, five cricketers have symbolised different stages of my life — five icons who inspired, moved, and accompanied me as time unfurled.

Sunil Gavaskar: The Pathbreaker

During my school and college years, Sunil Gavaskar was my north star. Calm, precise, and courageous, he stood up to the might of the West Indies pace battery with nothing but a cap and unshakable technique. No helmets, no flamboyance — just resolve. His debut series in 1971, with 774 runs, announced that India had arrived. When he retired with over 10,000 Test runs and 34 centuries, he left behind not just records, but a legacy.Gavaskar gave Indian cricket an identity. We called him the "Little Master," but his influence was monumental. His final Test innings — a poetic 96 on a difficult pitch against Pakistan in 1987 — was a masterclass. I was in college, captivated by every stroke. He taught us that we could be world-class, that Indian batsmen could dominate with skill and patience.

Kapil Dev: The Gamechanger

As I entered Jawaharlal Nehru University for my postgraduate studies, Kapil Dev exploded onto the scene. Fast-bowling, hard-hitting, and fiercely proud, he was the antidote to all the clichés about Indian cricketers. Hailing from Haryana, Kapil broke barriers with his athleticism and charisma.He took 434 Test wickets and scored over 5,000 runs. But what sealed his place in the hearts of millions was that magical summer of 1983 — leading India to their first World Cup win at Lord's. His unbeaten 175 against Zimbabwe remains etched in legend. He was raw courage. Kapil didn't just change matches — he changed mindsets. He told us, through every action, that India could win, anywhere, against anyone.

The God of Cricket

By the time Sachin Tendulkar made his debut in 1989, I had joined the police force. It was a demanding life, but no matter where I was — in a distant district, on night duty, or in a high-pressure post — I found a way to follow Tendulkar. At 16, he took on Pakistan's fearsome bowlers. From then on, he carried our hopes with unmatched consistency.Tendulkar's career — 100 centuries, 34,000 runs — is astonishing. But even more inspiring was how he carried himself. His Sharjah heroics, his double century in Gwalior, his resilience after the Mumbai attacks — they were more than just cricket. They were moments of collective healing and pride. For me, Sachin was not just a cricketer. He was a life lesson. His poise, discipline, and humility were as instructive as his batting. I remember watching his farewell at Wankhede with moist eyes. It felt like the end of a personal era.

MS Dhoni: The Calm Conqueror

Then came MS Dhoni, just as I had reached the peak of my career. Hailing from Ranchi, he showed that dreams didn't require big cities. With his lightning glove work and icy nerves, he revolutionised Indian cricket.His leadership was fearless. Under him, India won the inaugural 2007 T20 World Cup, the 2011 ODI World Cup, and the 2013 Champions Trophy — a trifecta never achieved before. That last six at Wankhede in 2011 is a memory etched in national consciousness.Dhoni was my modern hero — understated, tactical, and unfailingly composed. Even amidst my busiest days, I made time for his matches. His helicopter shot, his late flourishes, his cool behind the stumps — they were moments of joy in an otherwise hectic life. He taught us that silence could be strength, and success could be simple.

Virat Kohli: The Modern Warrior

Virat Kohli came into my life as I took on challenging leadership roles and even represented India in UN missions. In the fast-paced, digital world, cricket became more accessible — but no less meaningful.Kohli, with his aggression and ambition, brought a new edge to Indian cricket. He led from the front — fit, fierce, and unrelenting. His centuries overseas, especially in England and Australia, were not just personal triumphs but national milestones. Under his captaincy, India became the world's No. 1 Test side and won a historic series in Australia.His recent retirement, alongside Rohit Sharma, marks the end of another golden chapter. But his legacy will endure — one of passion, purpose, and pride. Kohli redefined belief. He made us expect victory — not just hope for it.

A Constant Companion

As I now stand at the threshold of retirement, I find myself reflecting on this extraordinary fifty-year bond with cricket.From transistor radios to mobile apps, from whites to coloured kits, from five-day Tests to T20 thrillers — cricket has evolved, and so have I. But the emotion remains unchanged. Every boundary still brings a smile. Every wicket still raises my heartbeat. I've seen stadiums change, formats shift, players come and go — but the love has never dimmed. Cricket has mirrored my life — full of struggle, grace, intensity, and occasional triumphs. Today, as I complete five decades of being a fan, I feel only gratitude. Cricket has been my joy, my escape, my teacher. It taught me patience, resilience, teamwork, and above all, hope.For many, cricket may just be a sport. But for me, it is memory, meaning, and music — a rhythm that continues to play in the background of my life, beautifully uninterrupted.

# From Nobel Laureate to National Liability

Muhammad Yunus, once hailed as a visionary economist and social reformer, now accused of steering Bangladesh into deeper division and decay through a caretaker regime defined more by personal retribution than national stewardship This week's attack on Rabindranath Tagore's ancestral home in Sirajganj is no mere incident but a stark symptom of Bangladesh's deterioration. Once a cultural sanctuary, it now lies desecrated by mob violence over a trivial dispute — reflecting a nation fraying under extremism, institutional decay, and political chaos.The state's feeble response exposes its waning control, while the turmoil mirrors the catastrophic misjudgements of Chief Adviser Muhammad Yunus's fractured stewardship. Once revered worldwide as the architect of microfinance and a Nobel laureate whose work redefined social entrepreneurship, Muhammad Yunus's trajectory into Bangladesh's political arena has proved paradoxically corrosive. His appointment as the head of the caretaker Government, intended to ensure impartiality and a smooth transition, has instead become synonymous with deepening partisan rancour and administrative shortsightedness. Yunus's virulent antipathy towards the Awami League, and particularly its leader Sheikh Hasina — scion of the revered Bangabandhu Sheikh Mujibur Rahman — has become the defining characteristic of his Governance. It is widely known that Sheikh Hasina once sought to imprison Yunus on charges of financial irregularities, charges that Yunus has deftly manipulated to foment public dissent against her and to galvanise efforts not merely to dislodge her from power but to systematically excise her family's enduring imprint on Bangladesh's national consciousness. This vendetta is no more visible than in the excision of Bangabandhu's visage from the nation's currency notes.Since 1971, the Father of the Nation's image has been etched onto the Taka, an emblematic tribute to the liberation struggle and a unifying symbol of identity. The Yunus administration's replacement of this enduring iconography with cultural landmarks, framed under the pretext of "depoliticising" currency, reveals itself as an act less of sober governance than of emotional retribution. To excise the very face that personifies Bangladesh's birth is to leave the country from its roots, a symbolic mutilation that threatens to fracture collective memory.Yunus's rhetoric has further inflamed divisions. In a contentious address at London's Chatham House, he openly questioned the legitimacy of the Awami League. His inflammatory statements do not merely delegitimise a political party; they alienate millions of citizens who have invested their faith in the Awami League over decades. This polarising discourse deepens the fissures within an already fragile polity, fostering discord where unity is desperately needed. Compounding these political fissures is the dire economic reality confronting Bangladesh under Yunus's leadership. At the same Chatham House forum, Yunus lamented that the economy had not simply stalled but regressed beneath zero, burdened by "immense debt pressure" and foreign reserves "at the bottom — because they're empty." The banking sector, he revealed, has "completely collapsed," the victim of "rampant corruption, bribery and money laundering" allegedly perpetrated during the previous Government's tenure.The revelation that billions — estimated at $234 billion — have been siphoned off via illicit channels paints a grim picture of systemic plunder, one that threatens to choke any prospects of recovery. However, the indictment of the past also illuminates the present conundrum: the interim Government itself inherited and perpetuated systemic rot. The wholesale replacement of bank boards with cronies issuing loans as "gifts" compounds institutional dysfunction. The challenge of rehabilitating a banking sector crippled by nepotism, impunity, and political interference looms large, a task made all the more formidable by ongoing factional infighting and a deteriorating governance framework.Globally, Yunus's stature has suffered a perceptible decline. Despite proclamations of "enormous support" from the IMF and foreign Governments, reality paints a more sobering tableau. Notably, the UK Prime Minister reportedly declined to meet Yunus during a recent diplomatic mission, a pointed gesture of diplomatic coolness that exposes his precarious standing on the world stage. This tacit rebuff marks a sharp contrast to his previous global acclaim, highlighting how domestic political entanglements and perceived instability have diminished his credibility. The interim Government's revisionist approach to history and national symbolism has only served to alienate broad swathes of the population. The rewriting of textbooks, removal of Sheikh Mujib's statues from public spaces, and suspension of Awami League activities are widely perceived not as reforms but as punitive purges. This behaviour reeks of sectarianism disguised as statesmanship — a profound breach of the mature leadership Bangladesh urgently needs. Responses from emergent political entities, such as the National Citizen Party, articulate the widespread scepticism gripping the political milieu. While tentatively welcoming the prospect of elections in the first half of next year, the NCP conditions its support on the implementation of the July Charter and Declaration, alongside comprehensive institutional reforms.Their insistence on restructuring the Election Commission and prioritising local elections signals a demand for foundational renewal before any credible national vote can transpire. This cautious posture encapsulates the broader anxieties of a civil society wary of being entrapped in another cycle of compromised democracy. The quest to recover stolen assets in countries riddled with entrenched patronage systems is widely acknowledged as Sisyphean. Extensive research by governance watchdogs like Transparency International and the World Bank elucidates that such endeavours demand not only domestic resolve but also robust international cooperation, forensic accounting expertise, and a judiciary capable of withstanding political pressure. Bangladesh's current fissures and institutional weaknesses severely constrain such ambitions, casting doubt on the feasibility of Yunus's promises to repatriate illicit capital without a concerted, unified national effort. Yunus's tenure illustrates the peril inherent when a fragile democracy is entrusted to a leadership that substitutes vindictiveness for statesmanship — rewriting history not to enlighten but to erase. The rise and precipitous fall of Muhammad Yunus as Bangladesh's political architect serve as a sobering admonition of the consequences wrought when personal animus supplants public duty.His relentless pursuit of political objectives, seemingly intertwined with an abiding enmity towards the Awami League and its storied legacy, has not only imperilled his standing but threatens to thrust the nation further into fragmentation and despair. The symbolic purging of Bangabandhu from the currency and public memory is more than mere iconoclasm; it is an affront to the nation's very soul. Consequently, the future of a 'New Bangladesh' hangs precariously in the balance, burdened by economic stagnation, vindictive politics, and a rising tide of extremism. Without a fundamental shift towards inclusive governance, respect for historical legacy, and robust institutional reform, Bangladesh risks becoming a cautionary case study in the devastating aftermath of regime-change projects


# Aung San Suu Kyi at 80: Forgotten Behind Bars

Once a global icon of democracy, her plight now draws diminishing international outrage. Yet even as the West looks away, resistance forces in Myanmar are gaining ground. The junta's grip is slipping, but Suu Kyi's life remains in peril as the battle for Myanmar's future intensifiesOn June 19, 2025, Aung San Suu Kyi, will complete 80 years of her life and step into the 81st year. She remains in prison. The last one of her sham trials — all widely condemned the world over — which ended on December 30, 2022, sentenced her to seven years in prison. With this, the total number of years to which she was sentenced came to 33, which was subsequently reduced to 27 years. This suggests that Myanmar's ruling junta, which calls itself State Administration Council, wants her to die in prison.What is striking in this context is the waning interest of the Western democracies in her incarceration and the struggle for democracy in Myanmar. They, doubtless, continue treat the junta as an outcast and retain the sanctions imposed on it and its leaders. Yet expressions of outrage over her continued imprisonment and the junta's savage military action against civilian populations in the areas controlled by the People's Defence Force (PDF), the armed force of the opposition National Unity Government (NUG), and the ethnic armed organisations (EAOs), which are waging war against it in cooperation with one another, are now fewer and less strident.This, of course, is a result of the emergence of new issues like the Ukraine war and Israel's action in Gaza which now occupy centre stage in the general global discourse. Nevertheless, this diversion of global attention helps to reduce the pressure on the junta to restore democracy in the country and conduces to making sure that it will be ousted only if, and when, it is defeated in the civil war now raging in Myanmar.The opposition forces include, besides the PDF, the Three Brotherhood Alliance (henceforth the Alliance) comprising the Myanmar National Democratic Alliance Army (MNDAA), active in the Kokang Special Region of northern Shan State, the Ta'ang National Liberation Army (TNLA), also active in the Shan State and the Arakan Army (AA), based in the Rakhine State in the country's western part, acting in close cooperation with the PDF and other ethnic armies. They are increasingly gaining the upper hand.The Sit-Tat (as Myanmar's army is called), has suffered a series of reverses since the Alliance launched its offensive, codenamed Operation 1027, on October 27, 2023. The AA had brought almost the entire Rakhine State under its control by April, 2024. The MNDAA claimed on July 31, 2024, that it had captured Sit-Tat's military base in Lashio, a city in Shan State close to the border with China, and its airport. This was a major loss for the junta. As Vivek Shankar has pointed out in a piece in The New York Times datelined August 5, 2024, the "city of Lashio and its airport lie on a crucial trade corridor to Yunnan Province in China, which is spending hundreds of millions of dollars on a high-speed rail link and other infrastructure projects on both sides of the border."The opposition forces now control large swathes of territory along Myanmar's borders and mountainous regions; the military retains control over the major cities and lowlands in the central Irrawaddy Valley.It is losing even the cities and towns. A report (datelined August 13, 2024) by-lined The Irrawaddy, in the website The Irrawaddy, and carried under the headline "Junta Controls Fewer Than 100 of Myanmar's 350 Towns: NUG," cited the latter's defence minister, U Yee Mon, as saying that only 98 of Myanmar's 350 townships remained under the junta's control. According to the report, the NUG's Defence Ministry divided Myanmar's towns into four categories — 75 completely captured by anti-regime groups, 105 surrounded by anti-regime groups; 75 being fought over, and 98 towns remaining under the regime's control.According to an article (datelined June 4, 2025) by Banyar Aung, carried in The Irrawaddy, the ethnic Arakan Army (AA) has notched up major gains since launch-



ing its Rakhine offensive in November 2023, seizing control of 14 out of 17 townships in the western state. Of the three townships still under junta control, battles are raging in Sittwe and Kyaukphyu, while Manaung is the only township from where clashes have not been reported.The AA has also secured the entire stretch bordering India and Bangladesh following its capture of territory along the Naf River including Maungdaw, Buthidaung, and Chin State's Paletwa Township. This has led to Bangladesh establishing direct contact with it and India maintaining ties through the Government of Mizoram.The junta, doubtless, has sought to hit back. In an article (datelined March 19, 2025), appearing under the headline "Mapping the Myanmar Junta's Gains, Losses and Stalemates Since 1027", in The Irrawaddy, Moe Sett Nyen Chan, a military analyst, writes that in 2024, the Sit-Tat, as the junta's army is called, switched to a more dynamic strategy, employing mobile and pro-active defensive tactics and launching counter-offensives across the country, relying heavily on war planes and drones. These tactics, however, have yet to produce meaningful or decisive victories. As stated in the article, the areas reclaimed by the junta collectively account for less than one per cent of the territory, towns, and camps previously seized by resistance forces. Besides, the regained areas remain under constant threat, encircled by resistance forces.The article further states that the opposition forces have responded by intensifying guerrilla-style operations involving ambushes, the laying of mines, and repeated attacks on the Sit-Tat's positions. They doubtless have to battle numerous odds. The junta, for example, recaptured most of Loikaw Township in 2024 after Karenni resistance forces withdrew, apparently because of ammunition shortage.The Sit-Tat, however, is facing serious problems of its own, and is staring at almost certain defeat in the long run. Its morale is very low. Internal discord is growing. Several three-star generals have been removed. Many younger officers are unhappy as they recognise that almost the entire country is against them. According to a piece by Ye Myo Hein (datelined May 4, 2023) featured by the United States Institute of Peace, it was found that the Sit-Tat, whose "headcount," showed a "strength of a total 300,000-400,000 before the coup," currently "had a strength of about 150,000 personnel."Roughly 70,000 are combat soldiers. At least 21,000 service members have been lost through casualties, desertion and defection since the coup. The advantage the Sit-Tat has in its possessions of tanks and armoured vehicles, is, to a great extent, neutralised by the fact that these are very difficult to deploy in the densely-forested mountainous areas, marked by deep gorges and steep climbs, which are the strongholds of the opposition.It has artillery and air-support. These, however, do not win wars even when supported by heavily-armed trained troops. Otherwise, the United States would have romped to a victory in Vietnam.It is a matter of time before the junta is ousted. When that happens, it will be a great vindication of the prolonged struggle Aung San Suu Kyi has waged, at great cost to herself, for freedom and democracy in Myanmar. There is, however, a very serous danger that needs to be talked about. It is of the junta getting her murdered in prison and trying to pass it of as death caused by old age-related natural causes.If this happens, one of the causes will be the junta's belief that the West has lost interest in Myanmar and will do no more than expressing routine condemnation before passing on to subjects considered more pressing.







# చరిత్ర సృష్టించిన మార్క్రమ్ మామ.. తొలి ఆటగాడిగా..!



సౌతాఫ్రికా స్టార్ బ్యాటర్ ఎయిడెన్ మార్క్రమ్ చరిత్ర సృష్టించాడు. ఐసీసీ డబ్ల్యూటీసీ ఫైనల్ చరిత్రలో నాలుగో ఇన్నింగ్స్‌లో సెంచరీ బాదిన తొలి బ్యాటర్‌గా మార్క్రమ్ నిలిచాడు. అంతేకాకుండా ఐసీసీ టోర్నీ ఫైనల్స్‌లో సౌతాఫ్రికా తరఫున సెంచరీ సాధించిన తొలి ఆటగాడిగా కూడా రికార్డ్ అందుకున్నాడు. లార్డ్స్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఫైనల్లో మార్క్రమ్(159 బంతుల్లో 11 ఫోర్లతో 102 బ్యాటింగ్) శతకంతో చెలరేగారు. ఈ సెంచరీతో పలు రికార్డ్స్‌ను తన పేరిట లిఖించుకున్నాడు.

**తొలి బ్యాటర్‌గా..**

డబ్ల్యూటీసీ ఫైనల్స్‌లో సెంచరీ సాధించిన మూడో బ్యాటర్ మార్క్రమ్ కాగా.. అతని కన్నా ముందు ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ ఈ ఫీట్ సాధించారు. భారత్‌తో జరిగిన డబ్ల్యూటీసీ 2023 ఫైనల్‌లో ట్రావిస్ హెడ్(163), స్టీవ్ స్మిత్(121) సెంచరీలు అందుకున్నారు. అయితే ఈ ఇద్దరూ తొలి ఇన్నింగ్స్‌లోనే ఫీట్ సాధించారు. కానీ మార్క్రమ్ నాలుగో ఇన్నింగ్స్‌లో శతకం అందుకోవడం విశేషం.తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన మార్క్రమ్.. రెండో ఇన్నింగ్స్‌లో శతకం సాధించడం ద్వారా మరో ఘనతను అందుకున్నాడు. లార్డ్స్ వేదికగా జరిగిన టెస్ట్‌లో డకౌట్ అవ్వడంతో పాటు సెంచరీ బాదిన 9వ బ్యాటర్‌గా మార్క్రమ్ నిలిచాడు. 1980 తర్వాత లార్డ్స్‌లో ఈ ఫీట్ సాధించిన మూడో బ్యాటర్‌గా నిలిచాడు. మార్క్రమ్ కంటే ముందు 2002లో మైకేల్ వాన్.. భారత్‌తో జరిగిన టెస్ట్‌లో ఈ ఫీట్ సాధించగా.. 2016లో పాకిస్థాన్ ప్లేయర్ మిస్బా ఉల్ హక్ ఈ ఘనతను అందుకున్నాడు.

**లార్డ్స్‌లో అరుదైన ఫీట్..**

ఓ టెస్ట్ మ్యాచ్‌లో సెంచరీతో పాటు వికెట్లు తీసిన నాలుగో సౌతాఫ్రికా క్రికెటర్‌గానూ మార్క్రమ్ గుర్తింపు పొందాడు. అతని కన్నాముందు బ్రూస్ మిచెల్, గ్రేమ్ పొలాక్, జాక్వస్ కల్లిస్ ఈ ఫీట్ సాధించారు. లార్డ్స్‌లో ఐసీసీ ఫైనల్‌లో సెంచరీ చేసిన మూడో ఆటగాడు: వెస్టిండీస్ దిగ్గజాలు క్లైవ్ లాయిడ్, వివ్ రిచర్డ్స్ తర్వాత లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో ఐసీసీ ఫైనల్‌లో సెంచరీ నమోదు చేసిన మూడో బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు.లార్డ్స్ వేదికగా జరిగిన ఐసీసీ ఫైనల్లో సెంచరీ చేసిన మూడో ఆటగాడిగానూ మార్క్రమ్ రికార్డ్ సాధించాడు. మార్క్రమ్ కంటే ముందు వెస్టిండీస్ దిగ్గజాలు క్లైవ్ లాయిడ్, వివ్ రిచర్డ్స్ తర్వాత లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్ జరిగిన ఐసీసీ ఫైనల్స్‌లో సెంచరీ చేశారు.

**డివిలియర్స్ రికార్డ్ బ్రేక్..**

టెస్టుల్లో నాలుగో ఇన్నింగ్స్‌లో అత్యధిక సెంచరీలు చేసిన సౌతాఫ్రికా బ్యాటర్‌గా మార్క్రమ్ నిలిచాడు. ఈ క్రమంలో అతను ఏబీ డివిలియర్స్‌ను అధిగమించాడు. మార్క్రమ్ నాలుగో ఇన్నింగ్స్‌లో మూడు సెంచరీలు చేయగా.. డివిలియర్స్ 2 సెంచరీలు నమోదు చేశాడు. ఓవరాల్‌గా నాలుగో ఇన్నింగ్స్‌లో అత్యధిక సెంచరీలు చేసిన జాబితాలో సునీల్ గవాస్కర్, గ్రేమ్ స్మిత్‌లు ఉన్నారు. ఈ ఇద్దరు నాలుగు శతకాలు నమోదు చేశారు.

# ఓటమికి ఒకర్ని నిందించను: శ్రేయస్ అయ్యర్

ముంబై టీ20 ప్రీమియర్ లీగ్ ఫైనల్లో శ్రేయస్ అయ్యర్ సారథ్యం వహించిన సోబో ముంబై ఫాల్కన్స్ ఓటమిపాలైంది. 9 రోజుల వ్యవధిలోనే కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ రెండు ఫైనల్ మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూశాడు. ఈ నెల 3న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో జరిగిన ఐపీఎల్ 2025 ఫైనల్లో శ్రేయస్ అయ్యర్ నడిపించిన పంజాబ్ కింగ్స్ ఓటమిపాలైన విషయం తెలిసిందే.ఇక గురువారం జరిగిన ముంబై ప్రీమియర్ టీ20 లీగ్ ఫైనల్లో ముంబై సౌత్ సెంట్రల్ మరాఠ రాయల్స్ చేతిలో శ్రేయస్ నడిపించిన ముంబై ఫాల్కన్స్ జట్టు ఓటమిపాలైంది. ఈ రెండు ఫైనల్లోనూ శ్రేయస్ అయ్యర్ బ్యాటర్‌గా విఫలమయ్యాడు. టీ20 ఫార్మాట్‌లో అద్భుతమైన కెప్టెన్‌గా ప్రశంసలు అందుకుంటున్న అయ్యర్.. కీలక మ్యాచ్‌ల్లో బ్యాట్‌తో రాణించలేక విమర్శల పాలవుతున్నాడు.తాజా ఫైనల్లో శ్రేయస్ అయ్యర్(17 బంతుల్లో 12) వైఫల్యంతో ముంబై ఫాల్కన్స్ జట్టు 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. వాంఖడే వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఫాల్కన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 157 పరుగులే చేసింది. అనంతరం ముంబై సౌత్ సెంట్రల్ మరాఠ రాయల్స్ 19.2 ఓవర్లలో 5 వికెట్లకు 158 పరుగులు చేసి గెలుపొందింది.ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన శ్రేయస్ అయ్యర్.. ఈ ఓటమి తీవ్ర నిరాశకు గురిచేసిందన్నాడు. అయితే ఈ ఓటమికి జట్టులో ఏ ఒక్కర్ని నిందించలేనని స్పష్టం చేశాడు. 'ఈ ఓటమికి ఒకర్ని నిందిస్తూ.. ఓ ప్రత్యేకమైన సంఘటన కారణమని నేను చెప్పాలనుకోవడం లేదు. ఓవరాల్‌గా మా జట్టు ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శన కనబర్చారు. ఫైనల్‌కు చేరే క్రమంలో మేం ఒక్క మ్యాచ్ కూడా ఓడలేదు. ఫైనల్లోనే ఓటమిపాలయ్యాం. ఈ టోర్నీ మేం ఓడించి ఒకే ఒక్క మ్యాచ్. కాబట్టి ఈ ఓటమికి నేను ఎవర్నీ నిందించలేను.అలా చేస్తే ఓ ఆటగాడికి వెన్ను పోటు పొడిచినట్లు అవుతుంది. అలా చేయడం నాకు ఇష్టం ఉండదు. ఫైనల్లో ఓడిన తర్వాత నిరాశకు గురవ్వడం సర్వసాధారణం. ఈ ఓటమి మా ఆటగాళ్లకు బాధ కలిగించి ఉంటుంది. కానీ వచ్చే ఏడాదికి ఈ ఓటమి అదనపు ప్రేరణగా.. ఆత్మవిశ్వాసంగా మారుతుంది. మా కుర్రాళ్లు వారి ప్రదర్శన పట్ల గర్వపడాలి. వరుసగా రెండు ఫైనల్లో ఓడిపోవడం బాధగానే ఉంది.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు.

# మీనాక్షి మేడం ఏంటి ఇలా తయారైంది?



ఈ ఏడాది ఆరంభంలో సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సూపర్ హిట్ దక్కించుకున్న మీనాక్షి చౌదరి కెరీర్‌లో దూసుకు పోతుంది. గత ఏడాది ఈమె నుంచి పలు సినిమాలు వచ్చాయి. వాటిల్లో లక్కీ భాస్కర్ మినహా మరే సినిమాలు అంతగా ఆడలేదు. అందుకే ఈసారి కాస్త జాగ్రత్తగా సినిమాలను ఎంపిక చేసుకుంటున్నట్లు సమాచారం అందుతోంది. ఇప్పటికే ఈమె చేస్తున్న సినిమాలను చూస్తే పక్కా హిట్ అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో కామెడీ యాంగిల్‌ను చూపించిన మీనాక్షి చౌదరి ముందు ముందు మరిన్ని గ్లామర్ షో పాత్రలను చేయడంతో పాటు, నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంపిక చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఈ అమ్మడు నాగ చైతన్యకు జోడీగా ఒక సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇక నవీన్ పొలిశెట్టి మోస్ట్ అవైటెడ్ ఎంటర్‌టైనర్ అనగనగ ఒక రాజు సినిమా సైతం ఈ ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమాలోనూ మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా కనిపించబోతుంది. ఈ రెండు సినిమాలు కాకుండా మరికొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. ఈ ఏడాది మరో రెండు సినిమాలకు కమిట్ కావాలని ఈ అమ్మడు భావిస్తుంది. కానీ రెండు సినిమాలు మాత్రమే ఈ ఏడాదిలో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. సినిమాల సంఖ్య పెంచకుండా ఎక్కువ హిట్స్ కొట్టాలని ఈమె కోరుకుంటుంది.మీనాక్షి చౌదరి సోషల్ మీడియాలో ఈ మధ్య చాలా యాక్టివ్‌గా ఉంటుంది. గత ఏడాది నుంచి ఈమె ఫాలోవర్స్ సంఖ్య అత్యధికంగా పెరుగుతూ వస్తుంది. ఇన్‌స్టాలో దాదాపుగా మూడు మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న మీనాక్షి చౌదరి వరుసగా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో పోలీస్ ఆఫీసర్‌గా స్టిఫ్‌గా కనిపించిన ఈ అమ్మడు, ఇప్పుడు చాలా సన్నగా కనిపిస్తోందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈమధ్య కాలంలో మీనాక్షి చౌదరి కొంత బరువు తగ్గి ఉంటుందా అనే చర్చకు ఈ ఫోటోలు తెర తీశాయి.కెరీర్ ఆరంభంలో సన్నగా కనిపించిన మీనాక్షి చౌదరి మధ్యలో కాస్త బరువు పెరిగింది. ఇప్పుడు తిరిగి బరువు తగ్గింది. ముఖ్యంగా ఈమె ఈ ఔట్ ఫిట్‌లో సన్నని నడుముతో కనిపించడంతో అంతా కూడా వావ్ అంటున్నారు. ఈ విభిన్నమైన ఔట్ ఫిట్ కారణంగా మీనాక్షి మరింత అందంగా కనిపించడంతో పాటు, నెటిజన్స్ చూపు తిప్పనివ్వడం లేదు అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ ఫోటోలపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ముందు ముందు ఇలాగే మీనాక్షి చౌదరి ఫిజిక్‌ను మెయింటెన్ చేస్తే యంగ్ స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ గా మారే అవకాశాలు ఉంటాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# ఆ టాప్ హీరోయిన్ రీ ఎంట్రీ ఉందా లేదా..?

సౌత్ స్టార్ హీరోయిన్ అసిన్ తెలుగులో కూడా సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. అటు సీనియర్ స్టార్స్ తో పాటు ప్రభాస్, పవన్ కళ్యాణ్ లాంటి స్టార్స్ తో కూడా అమ్మడు నటించింది. ఐతే సౌత్ తో పాటు బాలీవుడ్ లో కూడా సూపర్ హిట్ సినిమాల్లో నటించిన ఆసిన్ అక్కడ మంచి క్రేజ్ సంపాదించింది. ఐతే పెళ్లి తర్వాత అమ్మడు పూర్తిగా సినిమాలకు దూరమైంది. ఈమధ్య పెళ్లి తర్వాత చాలా మంది కెరీర్ కు గ్యాప్ ఇచ్చి మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చి సర్ ప్రైజ్ చేస్తున్నారు. అఫ్కోర్స్ హీరోయిన్ పాత్రలే చేయకపోయినా సరే సపోర్టింగ్ రోల్స్ లో తమ సత్తా చాటుతున్నారు.20 ఏళ్ల క్రితం యూఎస్ వెళ్లిన లయ మళ్లీ తమ్ముడు సినిమాతో మేకప్ వేసుకున్నారు. ఐతే అసిన్ కి మళ్లీ సినిమాల్లో నటించే ఆలోచన ఉందా లేదా అన్నది తెలియాల్సి ఉంది. బాలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తూ సడెన్ గా కెరీర్ కి ఫుల్ స్టాప్ పెట్టేసింది అమ్మడు. 2015 లో అసిన్ చివరగా ఆల్ ఈజ్ వెల్ సినిమా చేసింది. ఆ తర్వాత ఏ సినిమా చేయలేదు. ఆ నెక్స్ట్ ఇయర్ అనగా 2016 లోనే రాహుల్ శర్మని పెళ్లాడింది ఆసిన్. 2017 లో వాళ్లకు ఒక పాప పుట్టింది.ఇక పెళ్లి ఆ వెంటనే తల్లి అవ్వడంతో ఆసిన్ కంప్లీట్ ఫ్యామిలీ ఉమెన్ గా మారింది. అందుకే ఈ పదేళ్లలో కనీసం ఒక సినిమా వేడుకల్లో కూడా సరదాగా కూడా కనిపించలేదు ఆసిన్. ఐతే అసిన్ సినిమాలకు గ్యాప్ ఇచ్చింది కానీ ఫుల్ స్టాప్ పెట్టినట్టు కాదని కొందరు అంటున్నారు. ఆడియన్స్ లో ఒక క్రేజ్ ఉన్న ప్రతి హీరోయిన్ తమ ఫ్యాన్స్ ని అలరించడానికి ఎప్పుడూ సిద్ధంగానే ఉంటారు. కానీ దానికి ఒక సరైన సమయం కావాల్సి ఉంటుందని చెబుతున్నారు.ఆసిన్ కి కూడా ఏదైనా ఆఫర్ వస్తే ఈ పాత్ర తను చేస్తేనే బాగుంటుంది అని అనిపిస్తే చాలు తప్పకుండా మళ్లీ ఆన్ స్క్రీన్ మెరుస్తుంది. ఐతే రీ ఎంట్రీ తర్వాత మళ్లీ హీరోయిన్ గా చేయకపోయినా తనకు సూటయ్యే పాత్రలతో ఆసిన్ మెప్పిస్తుందని చెప్పొచ్చు. ఒకప్పటి హీరోయిన్స్ రీ ఎంట్రీ ట్రెండ్ నడుస్తున్న ఈ టైం లో ఆసిన్ కూడా మళ్లీ టాలీవుడ్ సినిమాలు చేస్తే మాత్రం అమ్మడి ఫ్యాన్స్ సూపర్ హ్యాపీ అవుతారని చెప్పొచ్చు.



# సీనియర్ స్టార్‌తో హాట్ బ్యూటీ రొమాన్స్!

తల అజిత్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'తో మరో సక్సెస్ ఖాతాలో వేసుకున్న సంగతి తెలిసిందే. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన సినిమా తెలుగులోనూ బాగానే ఆడింది. రొటీన్ గ్యాంగ్ స్టర్ డ్రామా అనే రివ్యూలు వచ్చినా? వాటితో పనిలేకుండా బాక్సాఫీస్ వద్ద వసూళ్లతో సత్తా చాటింది. తాజాగా ఇదే కాంబినేషన లో మరో చిత్రానికి రంగం సిద్దమవుతోంది. అజిత్-ఆధిక్ కాంబినేషన్ లో ఇది రెండవ చిత్రం.'గుడ్ బ్యాడ్ అగ్లీ' సక్సెస్ చూసి అజిత్ ఇచ్చిన అవకాశం ఇది. ప్రస్తుతం



ఈ ప్రాజెక్ట్ కు సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. నవంబర్ లో రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని సన్నాహాలు చేస్తున్నారు. దీనిలో బాగంగా హీరోయిన్ గా శ్రీనిధి శెట్టిని తీసుకుంటున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆమెతో సంప్రదింపులు జరుపుతున్నారు. మరికొంత మంది భామల్ని పరిశీలించినా వాళ్లకన్నా శ్రీనిధి ఆ పాత్రకు పర్ఫెక్ట్ గా సెట్ అవ్వడంతో ఆమెనే ఎంపికయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఇటీవలే శ్రీనిధి 'హిట్ 3' తో తెలుగులో భారీ విజయం అందుకుంది. అంతకు ముందు కేజీఎఫ్ తో పాన్ ఇండియాలోనే ఫేమస్ అయింది. కానీ ఆ క్రేజ్ తో బిజీ నటి కాలేకపోయింది. ఇప్పుడిప్పుడిడే అవకాశాలు వస్తున్నాయి. తెలుగులో 'తెలుసు కదా' అనే చిత్రంలో నటిస్తోంది. ఇందులో సిద్దు జొన్నగడ్డకు జోడీగా కనిపించనుంది. అజిత్ తో ఛాన్స్ వస్తే తిరుగుండదు. శ్రీనిధికి కోలీవుడ్ లో మరో టర్నింగ్ పాయింట్ అవుతుంది.విక్రమ్ తో 'కోబ్రా'లో నటించినా ఆసినిమా పెద్దగా ఆడలేదు. అటుపై అక్కడ అవకాశాలు కూడా రాలేదు. తాజాగా అజిత్ సినిమాలో ఛాన్స్ అంటూ శ్రీనిధి పేరు తెరపైకి రావడంతో అమ్మడు నెట్టింట వైరల్ అవు తోంది. యాక్షన్ చిత్రాలకు శ్రీనిధి సెంటిమెంట్ గాను మారుతోంది. 'కేజీఎఫ్', 'హిట్' రెండు భారీ యాక్షన్ థ్రిల్లర్లే. శ్రీనిధి నటించిన ఆ రెండు సినిమాలు భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM